మార్నింగ్ కాఫీ విత్ హాట్ న్యూస్‌తో...! మీ

# డ్రీమ్ టైమ్స్

తెలుగు దిన పత్రిక

సోమవారం 16-03-2026
పేజీలు: 8 వెల: రూ.2/-
సంపుటి:5 సంచిక 146

Published from Kurnool circulated all over Andhra Pradesh and Telangana All District

## విలేకరులు కావలెను



తెలంగాణ ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా డ్రీమ్ టైమ్స్ దినపత్రికలో బ్యూరో, మండలాల రిపోర్టర్ గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయిలో ఉత్సాహవంతులైన యువతి ,యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును

8500066609


# మోగిన ఎన్నికల నగారా


## నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతానికి అసెంబ్లీ ఎన్నికలు


- తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్, అసోం, పుదుచ్చేరి ఎన్నికలకు ఈసీ షెడ్యుల్ విడుదల
- పశ్చిమ బెంగాల్‌లో రెండు విడతలు
- మిగిలిన రాష్ట్రాల్లో ఒకే దశలో పోలింగ్
- ఆరు రాష్ట్రాల్లో ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు రెండు విడతల్లో ఉప ఎన్నిక

న్యూఢిల్లీ మార్చి 15 (డ్రీమ్ టైమ్స్)
దేశంలో నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగింది. తమిళనాడు, కేరళం పశ్చిమ బెంగాల్, అసోం రాష్ట్రాలతోపాటు కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరిలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. ఈ మేరకు ఆదివారం ఢిల్లీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్‌కుమార్, కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, వివేక్ జోషి ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలతో తక్షణమే ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తోందని సీఈసీ తెలిపింది.

-మిగతా 3 లో





## నేను చనిపోలేదు..

- నేను బతికే ఉన్నాను అంటూ వీడియో రిలీజ్ చేసిన ఇజ్రాయల్ ప్రధాని నెతన్యాహు
- కేఫ్ లో కాఫీ తాగుతూ కనిపించిన నెతన్యాహు
- దేశం కోసం ప్రాణాలైనా అర్పిస్తానని వెల్లడి

న్యూఢిల్లీ
ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య భీకర యుద్ధం జరుగుతోంది. ఒకరిపై మరొకరు మిస్సైళ్ల వర్షం కురిపించుకుంటున్నారు. అయితే, 3 వారాలుగా యుద్ధం జరుగుతున్నా.. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కనిపించకపోవడంతో ఆయన ఉనికిపై అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఇరాన్ జరిపిన దాడుల్లో నెతన్యాహు చనిపోయారనే ప్రచారం సోషల్ మీడియాలో ముమ్మరంగా జరిగింది. కొన్ని రోజులుగా నెతన్యాహు ఎక్కడా కనిపించకపోవడంతో అనుమానాలు మరింత పెరిగిపోయాయి. ఈ క్రమంలో నేను చనిపోలేదు అంటూ స్వయంగా నెతన్యాహు రిలీజ్ చేసిన వీడియో వైరల్ గా మారింది.ప్రధాని నెతన్యాహు చనిపోయారనే వార్తలను ఇజ్రాయెల్ ఖండించిన సంగతి తెలిసిందే. తాజాగా నెతన్యాహు ఒక వీడియో రిలీజ్ చేశారు. టెల్ అవీవ్‌లోని ఓ కేఫ్‌లో కాఫీ తాగుతూ ఆయన కనిపించారు. ఈ వీడియో ద్వారా తనపై వస్తున్న వదంతులను తిప్పికొట్టారు నెతన్యాహు. అంతేకాదు తాను కాఫీ కోసం చనిపోతాను అంటూ ఫన్నీగా రిప్లయ్ ఇచ్చారాయన. నెతన్యాహు చనిపోవడంతో ఇజ్రాయెల్ ఆయన ఏఐ వీడియో రిలీజ్ చేసిందని, అందులో చేతికి 6 వేళ్లు ఉన్నాయన్న ప్రచారం జరిగింది. దీనిపైనా నెతన్యాహు

-మిగతా 3 లో

### జగన్‌కు ఏం

## రోగమొచ్చిందో!

మోదీకి బానిసగా మారాడు.. షర్మిల ధ్వజం



బొబ్బిలి, మార్చి 15 (డ్రీమ్ టైమ్స్)
'జగన్మోహన్‌రెడ్డికి ఏంరోగం వచ్చిందో.. మోదీకి బానిసలా మారాడు' అని పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. విజయనగరం జిల్లా బొబ్బిలి మండలం పారాదిలో ఆదివారం జరిగిన ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర (రచ్చబండ)లో ఆమె మాట్లాడారు. వైఎస్సార్ హయాంలో ప్రవేశపెట్టిన పథకం పోతుంటే జగన్‌కు ఏమాత్రం బాధ్యత లేదా? అని నిలదీశారు. 'ఉపాధి పథకానికి కేంద్రంలోని బీజేపీ తూట్లు పొడుస్తుంటే..

-మిగతా 3 లో

### నేనే తప్పూ

## చేయలేదు!



ఏలూరు, మార్చి 15 (డ్రీమ్ టైమ్స్)
మొయినాబాద్ డిన్నర్ పార్టీ ఘటనలో తనపై వచ్చిన కథనాలను ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్‌కుమార్ యాదవ్ ఖండించారు. ఆదివారం పోలీసు విచారణ ముగించుకుని హైదరాబాద్‌లోని తన నివాసానికి చేరుకున్న ఆయన.. మీడియాకు వీడియో ప్రకటన విడుదల చేశారు. 'నాకు ఎలాంటి దురలవాట్లూ లేవు. నేనే తప్పూ చేయలేదు. ఒక స్నేహితుడు పిలిస్తే కలవడానికి మొయినాబాద్ వెళ్లాను. అతడిని కలిసి వచ్చే సమయంలో జరిగిన కొన్ని ఘటనలపై మీడియాలో రకరకాల

-మిగతా 3 లో



## తమిళనాట హీరో విజయ్‌కు బీజేపీ ఆఫర్?

- 80 సీట్లు.. ఉపముఖ్యమంత్రి పదవి!
- అదేమీ లేదంటున్న టీవీకే వర్గాలు
- అన్నాడీఎంకే నేత పళనిసామిదీ అదే మాట

చెన్నై,
అసెంబ్లీ ఎన్నికల వేళ తమిళనాడు రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. ఎన్‌డీఏతో పొత్తు లేనేలేదని సినీ హీరో, టీవీకే అధినేత విజయ్ పదే పదే చెబుతున్నప్పటికీ.. బీజేపీ, టీవీకే మధ్య చర్చలు సాగుతున్నాయని.. అవి తుది అంకానికి చేరుకున్నాయని విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. మొత్తం రాష్ట్ర అసెంబ్లీ స్థానాల సంఖ్య 234 కాగా.. టీవీకేకు 80 ఇస్తామని.. విజయ్‌కు ఉపముఖ్యమంత్రి పదవి ఇస్తామని బీజేపీ ప్రతిపాదించినట్లు సమాచారం. అయితే ఆయన సీఎం పదవి కోరుతున్నారని, చర్చల్లో ఇదే కీలకంగా మారినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో పాలక డీఎంకే నేతృత్వంలోని కూటమికి, అన్నాడీఎంకే సారథ్యంలోని ఎన్డీఏకి మధ్య గట్టి పోటీ ఉందని.. ఓట్ల శాతంలో కాస్త తేడా వచ్చినా ఎన్నికల ఫలితాలు తారుమారయ్యే అవకాశాలు ఉన్నాయని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలిపోకుండా ఉండేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని.. విజయ్‌తో పొత్తుకు తెరవెనుక వివిధ మార్గాల్లో పనిచేస్తోందని అంటున్నాయి. ఈ వార్తలు విజయ్‌కు

-మిగతా 3 లో

## మరో జలసంధి మూసివేత?

- ఇరాన్‌కు మద్దతుగా యుద్ధంలోకి దిగేందుకు సిద్ధమవుతున్న హౌతీ గ్రూపు
- ట్రిగ్గర్‌పై వేళ్లు సిద్ధంగా ఉన్నాయని ప్రకటన
- 'బాబ్ ఎల్-మన్‌దెబ్' జలసంధిని దిగ్బంధించేందుకు యత్నించే అవకాశం

న్యూఢిల్లీ, మార్చి 15 (డ్రీమ్ టైమ్స్)
ఇప్పటికే హోర్ముజ్ జలసంధి మూసివేతతో ప్రపంచ వాణిజ్యం తలకిందులవుతోంది. వాణిజ్య నౌకలు ఎక్కడివక్కడ నిలిచిపోవడంతో చాలా దేశాల్లో ఇంధన సంక్షోభ పరిస్థితులు నెలకొన్నాయి. ఇలాంటి తరుణంలో వాణిజ్యపరంగా మరో కీలక జలసంధి 'బాబ్ ఎల్-మన్‌దెబ్' మూసివేతకు రంగం సిద్ధమవుతున్నట్లు జరుగుతున్న ప్రచారం ఆందోళన కలిగిస్తోంది. అదే జరిగితే..

-మిగతా 3 లో





## క్రాస్ ఓటింగ్ చేస్తే రూ.5 కోట్లు!

- రాజ్యసభ ఎన్నికల కోసం బీజేపీ ప్రలోభాలు
- డీకే శివకుమార్ వెల్లడి



బెంగళూరు,
రాజ్యసభ ఎన్నికల్లో తమకు అనుకూలంగా ఓటు వేయాలని కొందరు గుర్తు తెలియని వ్యక్తులు బెంగళూరులో ఉన్న ఒడిశా ఎమ్మెల్యేలకు రూ.5 కోట్ల చొప్పున ఇవ్వడానికి ప్రయత్నించారని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఆరోపించారు.ఇది కచ్చితంగా బీజేపీ నిర్వహించిన ఆపరేషన్ లోటస్‌యేనని ఆయన విమర్శించారు. ఈ ఉదంతంలో లంచం ఇవ్వడానికి ప్రయత్నించిన ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు చెప్పారు. క్రాస్ ఓటింగ్ కోసం నేతలను ప్రలోభ పెట్టడానికే వచ్చామని వారు అంగీకరించారని డీకే వివరించారు.




## పుట్టా మహేశ్‌పై చంద్రబాబు సీరియస్

- డ్రగ్స్ ఘటనల్లో ఎవరున్నా ఉపేక్షించేది లేదన్న సీఎం
- ఏలూరు ఎంపీకి టీడీపీ షోకాజ్ నోటీసు
- ఐదు రోజుల్లో వివరణ ఇవ్వాలని ఆదేశం
- దాని ఆధారంగా చర్యలుంటాయని స్పష్టీకరణ
- నివేదిక వచ్చేదాకా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలనీ ఎంపీకి నిర్దేశం

అమరావతి, మార్చి 15 (డ్రీమ్ టైమ్స్)
హైదరాబాద్ డ్రగ్స్ పార్టీ వ్యవహారంలో ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్‌కుమార్ యాదవ్‌పై వచ్చిన ఆరోపణలను ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు తీవ్రంగా పరిగణించారు. దీనిపై ఆయన్ను వివరణ కోరాలని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును ఆదేశించారు. డ్రగ్స్ లాంటి ఘటనల్లో ఎవరున్నా ఉపేక్షించేది లేదని స్పష్టంచేశారు. కొందరు వ్యక్తులు, నేతలు చేసే తప్పులకు పార్టీ నష్టపోయే పరిస్థితి రాకూడదన్నారు. వీలైనంత త్వరగా ఈ వ్యవహారంపై నివేదిక సమర్పించాలని రాష్ట్ర అధ్యక్షుడికి సూచించారు. దీనిపై వెంటనే స్పందించిన పల్లా.. పుట్టా మహేశ్‌కు షోకాజ్ నోటీసు జారీచేశారు. మొయినాబాద్ ఫాంహౌస్‌లో శనివారం జరిగిన ఘటనలో మత్తు పదార్థాలు

-మిగతా 3 లో



## మద్యం కేసు'ను బదిలీ చేయడం కుదరదు

- కేజ్రీవాల్ అభ్యర్థనను తోసిపుచ్చిన ఢిల్లీ హైకోర్టు

న్యూఢిల్లీ,
ఆమ్ ఆద్మీ పార్టీ అధ్యక్షుడు కేజ్రీవాల్‌కు ఢిల్లీ హైకోర్టులో చుక్కెదురైంది. మద్యం కేసు విచారణను మరో ధర్మాసనానికి బదిలీ చేయడం కుదరదని న్యాయస్థానం తేల్చిచెప్పింది. ఢిల్లీ మద్యం వ్యవహారానికి సంబంధించి సీబీఐ కేసులో

-మిగతా 3 లో



## లైఫ్ సైన్సెస్ రంగంలో 300 కోట్ల పెట్టుబడులు

- ఈ ప్రాజెక్టుతో 250 మందికి ఉద్యోగాలు: శ్రీధర్ బాబు

హైదరాబాద్, మార్చి 15 (డ్రీమ్ టైమ్స్)
అమెరికాకు చెందిన కేంబ్రిడ్జ్ ఐసోటోప్ లేబొరేటరీస్, స్థానిక కెమ్‌తత్వ చిరల్ సొల్యూషన్స్ సంయుక్తంగా లైఫ్ సైన్సెస్ రంగంలో అధునాతన తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చాయి. ఈ కంపెనీలు వచ్చే మూడేళ్లలో రూ.300 కోట్ల పెట్టుబడి పెడతాయని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. హైదరాబాద్ జీనోమ్ వ్యాలీ ఫేజ్-4లో ఏర్పాటు కానున్న ఈ ప్రాజెక్ట్ ద్వారా 250 మందికి ఉద్యోగాలు

-మిగతా 3 లో

## మతసామరస్యంతోనే రాష్ట్ర అభివృద్ధి

### మైనార్టీల సంక్షేమానికి తమ కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

- ప్రభుత్వ పథకాల్లో ముస్లింలకు తగిన ప్రాధానత్య ఇస్తున్నాం
- మతాల మధ్య చిచ్చు పెట్టడానికి కొందరు ప్రయత్నాలు చేస్తున్నాం
- అభివృద్ధిలో తెలంగాణను ముందుకు తీసుకెళ్దాం
- ఇఫ్తార్‌విందులో ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి



హైదరాబాద్ మార్చి 15 (డ్రీమ్ టైమ్స్)
సోదరభావంతో మనమందరం కలిసిమెలిసి ఉందామనీ, మతసామరస్యాన్ని పెంపొందించుకుందామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు. రంజాన్ అంటే కేవలం పండుగే కాదనీ, ఆత్మశుద్ధి చేసుకునే సమయమని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఆదివారం సాయంత్రం ఎల్‌బీ స్టేడియంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. కార్యక్రమంలో సీఎంతో పాటు టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్,

-మిగతా 3 లో

# నేపాల్‌లో ఘోర బస్సు ప్రమాదం..

### ఏడుగురు భారతీయ యాత్రికులు మృతి




**న్యూఢిల్లీ మార్చి 15 (డ్రీమ్ టైమ్స్)**
నేపాల్‌లో ఘోర బస్సు ప్రమాదం జరిగింది. భారతీయ యాత్రికులతో వెళ్తున్న బస్సు అదుపుతప్పి, పక్కనే ఉన్న లోయలోకి పడిపోయింది. ఈ ఘటనలో ఏడుగురు భారతీయులు మరణించారు. మరో ఏడుగురు గాయపడ్డారు. ఈ ఘటన నేపాల్‌లోని గండకి ప్రావిన్స్ పరిధిలో శనివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మనకామన టెంపుల్‌లో దర్శనం అనంతరం 16 మందితో కూడిన మినీ ఎలక్ట్రిక్ బస్ తిరుగు ప్రయాణం ప్రారంభించింది.ఈ 16 మందిలో ఒక డ్రైవర్, ఒక అసిస్టెంట్, మిగతా 14 మంది భారతీయ యాత్రికులున్నారు. బస్సు కొంత దూరం వెళ్లిన తర్వాత గోర్ఖా జిల్లాలో అదుపు తప్పింది. వెంటనే 200 మీటర్లున్న లోయలోకి పడిపోయింది. ఈ ఘటనలో ఏడుగురు మరణించగా, మరో ఏడుగురు గాయపడ్డారు. క్షతగాత్రులను సమీపంలోని అన్బుఖైరేనిలోని ఆస్పత్రికి తీసుకెళ్లి చికిత్స అందిస్తున్నట్లు గోర్ఖా జిల్లా ట్రాఫిక్ పోలీస్ ఆఫీస్ చీఫ్ సూరజ్ అర్యాల్ తెలిపారు. మృతుల్లో ఇద్దరు మహిళలు, ముగ్గురు పురుషులు ఉన్నారు. ఘటనపై సమాచారం అందిన వెంటనే సహాయక చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు.ప్రమాదానికి కారణమైన ఎలక్ట్రిక్ మినీ బస్సు డ్రైవర్ ఘటనా స్థలం నుంచి పారిపోయినట్లు పోలీసులు తెలిపారు. అతడి కోసం గాలిస్తున్నామన్నారు. అతడి అసిస్టెంట్‌కు గాయాలు కాగా, అతడు కూడా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అస్సాంలో మూడోసారి సీఎం పదవి చేపట్టేందుకు హిమాంత తహతహ..!



**న్యూఢిల్లీ మార్చి 15 (డ్రీమ్ టైమ్స్)**
అస్సాం లో అసెంబ్లీ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేయడంతో ఆ రాష్ట్రంలో ఒక్కసారిగా ఎన్నికల సందడి మొదలైంది. అస్సాంలోని మొత్తం 126 అసెంబ్లీ స్థానాలకు ఏప్రిల్ 9న పోలింగ్ జరగనుంది. మే 4న ఓట్లను లెక్కించి ఫలితాలు వెల్లడించనున్నారు. 2021 ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి విజయం సాధించింది.సీఎం హిమాంత బిశ్వశర్మ ఆధ్వర్యంలోని ఎన్డీఏ కూటమి మొత్తం 126 స్థానాల నుంచి 75 స్థానాలను గెలుచుకుని రెండోసారి అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు కూడా విజయం సాధించి వరుసగా మూడో సారి సీఎం పదవి చేపట్టాలని హిమాంత బిశ్వశర్మ తహతహలాడుతున్నారు. ఇదిలావుంటే ఈ ఎన్నికల కోసం బీజేపీ మార్చి 16 లేదా 17వ తేదీన ఒకేసారి అందరు అభ్యర్థుల పేర్లను ప్రకటించబోతోంది. ఈ విషయాన్ని హిమాంత బిశ్వశర్మ ఇటీవల ప్రకటించారు.

# అణ్వస్త్రాలు ప్రయోగించే రాకెట్ లాంచర్లు పరీక్షించిన ఉత్తర కొరియా



**ప్యాంగ్యాంగ్ మార్చి 15 (డ్రీమ్ టైమ్స్)**
ఉత్తరకొరియా మరో అత్యాధునిక ఆయుధాన్ని పరీక్షించింది. 600 ఎంఎం క్యాలిబర్ కలిగిన 12 మల్టీపుల్ రాకెట్ లాంచర్లను పరీక్షించింది. ఈ విషయాన్ని ఆ దేశ ప్రభుత్వ మీడియా కెసిఎన్ఎ వెల్లడించింది. ఈ వారం అమెరికా, దక్షిణ కొరియా దేశాలు సంయుక్త యుద్ధ విన్యాసాలు చేయడంతో ఉత్తర కొరియా వరుసగా ఆయుధాలను పరీక్షిస్తోంది. దాదాపు 420 కిలోమీటర్ల దూరంలోని శత్రు స్థావరాలను అంతం చేసేలా ఈ రాకెట్ లాంచర్లను నిర్మించినట్లు ఆ పత్రిక పేర్కొంది. దీంతో పాటు టాక్టికల్ న్యూక్లియర్ వెపన్స్ శక్తిపై ఓ అవగాహన కోసం దీన్ని పరీక్షించినట్లు తెలిపింది. ఈ పరీక్షలను ఉత్తర కొరియా అధినేత కిమ్ స్వయంగా పర్యవేక్షించారు. ఆయనతో పాటు దేశ వారసురాలిగా భావిస్తున్న కిమ్ జుయే కూడా ఉన్నారు. ఈ పరీక్షల్లో 364 కిలోమీటర్ల దూరంలో ఓ ద్వీపంలోని లక్ష్యంపై గురిపెట్టినట్లు ఆ పత్రిక వెల్లడించింది. శనివారం ఉత్తర కొరియా ఏకంగా 10 బాలిస్టిక్ క్షిపణులను రాజధాని ప్యాంగ్యాంగ్ సమీపం నుంచి సముద్రంలోకి పరీక్షించింది.

# లొంగిపోయిన 11మంది మావోయిస్టులు



**భువనేశ్వర్ మార్చి 15 (డ్రీమ్ టైమ్స్)**
ఒడిశాలోని కలహండి జిల్లాలో ఆదివారం 11మంది మావోయిస్టులు లొంగిపోయారు. వారిలో డివిజనల్ కమిటీ సభ్యుడు (డిసిఎం) నకుల్ కూడా ఉన్నారని, అతనిపై రూ.22లక్షల రివార్డు ఉందని అధికారులు తెలిపారు. మిగిలిన 10మంది మావోయిస్టులు నిషేధిత సిపిఐ (మావోయిస్ట్)లోని (బన్సధార, ఘుమ్సర్, నాగావళి) బిజిఎన్ విభాగానికి చెందినవారని అన్నారు. వారిలో ఐదుగురు ఏరియా కమిటీ సభ్యులు కాగా, మరో ఐదుగురు పార్టీ కేడర్స్ అని, వారిపై మొత్తంగా రూ.63.25లక్షల రివార్డు ఉందని కలహండి డిఐజి వై.బి. ఖురానియా తెలిపారు. ఎకె47 రైఫిల్, ఇన్సాస్ రైఫిల్, నాలుగు సెల్ఫ్–లోడెడ్ రైఫిల్స్ (ఎస్ఎల్ఆర్), నాలుగు సింగిల్ షాట్ ఆయుధాలు, 12–బోర్ గన్‌తో పాటు పెద్ద ఎత్తున మందుగుండు సామాగ్రిని స్వాధీనం చేశారని అన్నారు. డిసిఎం నకుల్ మహారాష్ట్రకు చెందినవారుకాగా, మిగిలిన వారు ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారని చెప్పారు.

# ఎన్నికల తాయిలాలు ప్రకటించిన బెంగాల్ ప్రభుత్వం



**కోల్‌కతా మార్చి 15 (డ్రీమ్ టైమ్స్)**
అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ తేదీల ప్రకటనకు ముందు.. బెంగాల్ ప్రభుత్వం ఎన్నికల తాయిలాలు ప్రకటించింది. వేలాది మంది ప్రభుత్వ ఉద్యోగులకు డిఎ చెల్లించనున్నట్లు ప్రకటించారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన తర్వాత నేటి సాయంత్రం నుండి ఎన్నికల ప్రవర్తనా నిబంధనావళి (ఎంసిసి) అమల్లోకి రానుంది. దీంతో మమతా ప్రభుత్వం సరిగ్గా గంట ముందుగా ప్రకటన విడుదల చేశారు. డిఎపై మమతా ప్రభుత్వం, ఉద్యోగుల మధ్య జరిగిన ఘర్షణ సుప్రీంకోర్టుకు కూడా చేరిన సంగతి తెలిసిందే. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా డిఎ చెల్లించాలని, బకాయిలు కూడా ఇవ్వాలని ఉద్యోగులు మొదట కోల్‌కతా హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసును రాష్ట్ర పరిపాలనా ట్రిబ్యునల్ (ఎస్ఎటి), కోల్‌కతా హైకోర్టు ద్వారా సుప్రీంకోర్టుకు వెళ్లింది. గతేడాది మే నెలలో, బెంగాల్ ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న బకాయిల్లో 25 శాతంచెల్లించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. అయితే ఆర్థిక సంక్షోభం కారణంగా రాష్ట్ర ప్రభుత్వం ఆరు వారాల గడువులోగా డిఎ చెల్లించలేకపోయింది. మరో ఆరు నెలల గడువు కోరింది. సెప్టెంబర్‌లో కోర్టు తీర్పును రిజర్వ్ చేసింది.

# విజయ్‌కు డిప్యూటీ సీఎం పదవి..
# టీవీకేకు 80 సీట్లు ఆఫర్ చేసిన బీజేపీ



**న్యూఢిల్లీ మార్చి 15 (డ్రీమ్ టైమ్స్)**
తమిళనాడులో రాజకీయం ఆసక్తికరంగా మారుతోంది. కొత్తగా టీవీకే పార్టీ పెట్టిన స్టార్ హీరో విజయ్‌కు డిప్యూటీ సీఎం పదవిని బీజేపీ ఆఫర్ చేసినట్లు సమాచారం. అలాగే ఈ అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకేకు 80 సీట్లు ఇచ్చేందుకు బీజేపీ ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. ఇరుపార్టీలకు సంబంధించిన విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. బీజేపీ, టీవీకే పార్టీల మధ్య పొత్తుల విషయంపై చర్చలు జరుగుతున్నాయి. ప్రస్తుతం ఈ చర్చలు తుదిదశలో ఉన్నాయి.బీజేపీ, టీవీకే కలిస్తే ఎన్డీయే కూటమిగా తమిళనాడులో పోటీ చేస్తారు. ప్రస్తుతం ఉన్న ప్రతిపాదనల ప్రకారం టీవీకేకు 80 సీట్లు ఇచ్చేందుకు బీజేపీ సిద్ధమైంది. అలాగే విజయ్‌కు డిప్యూటీ సీఎం పదవిని కూడా ఇస్తామన్నారు. కానీ, విజయ్ మాత్రం ముఖ్యమంత్రి పీఠంపై గురి పెట్టారు. ఇదే ఈ చర్చల్లో కీలకంగా మారింది. మరోవైపు ఈ చర్చలకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చొరవ తీసుకున్నారనే ప్రచారం జరిగింది. కానీ, ఈ అంశంలో పవన్ వైపు నుంచి ఎలాంటి స్పష్టత లేదు. తమిళనాడులో విజయ్‌కు మంచి ఫ్యాన్ బేస్ ఉంది. మాస్ ఫాలోయింగ్ ఉన్న ఇలాంటి నటుడి మద్దతు దొరికితే తమకు కలిసొస్తుందని బీజేపీ భావిస్తోంది. రెండు శాతం ఓట్లు తమిళనాడు రాజకీయాల్ని మార్చగలవని బీజేపీ భావిస్తోంది. అందుకే విజయ్ తమతో తోడైతే ఆ రెండు శాతం ఓట్లు తమవైపు మళ్లుతాయని బీజేపీ అంచనా.అయితే, బీజేపీతో చేరితే తమ విశ్వసనీయత దెబ్బతింటుందని టీవీకేకు చెందిన కొందరు నేతలు భావిస్తున్నారు. విజయ్ సొంత ఇమేజ్‌ను కోరుకుంటున్నాడని, తమ పార్టీ ఒక ప్రత్యామ్నాయంగా ఉండాలని అక్కడి నేతలు అంటున్నారు. అయితే, టీవీకేతో పొత్తు అంశం త్వరలోనే తేలనుంది. ఇక తమిళనాడు సహా వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ నేడు విడుదల కానుంది.

# యుద్ధంపై బ్రిక్స్‌లో కుదరని ఏకాభిప్రాయం

### కొన్ని సభ్య దేశాలు భాగస్వాములుగా ఉండడమే కారణం : విదేశాంగ శాఖ




**న్యూఢిల్లీ మార్చి 15 (డ్రీమ్ టైమ్స్)**
ఇరాన్ యుద్ధంపై బ్రిక్స్ ఏకాభిప్రాయం సాధించలేకపోయింది. సంయుక్త ప్రకటనను విడుదల చేయడంలో విఫలమైంది. కొన్ని సభ్య దేశాలు యుద్ధంలో భాగస్వాములైనందునే బ్రిక్స్ ఉమ్మడి వైఖరిని తీసుకోలేకపోయిందని విదేశాంగ శాఖ తెలిపింది. సభ్య దేశాలతో సంప్రదింపులు జరుపుతామని చెప్పింది. 'కొన్ని సభ్య దేశాలు పశ్చిమాసియాలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితిలో భాగస్వాములుగా ఉన్నాయి. అందుకే ప్రస్తుత ఘర్షణపై అవి ఒక ఉమ్మడి వైఖరిని తీసుకోలేకపోతున్నాయి. బ్రిక్స్‌కు అధ్యక్షత వహిస్తున్న దేశంగా షెర్పా ఛానల్ ద్వారా సభ్య దేశాలతో భారత్ చర్చలు జరుపుతోంది' అని విదేశాంగ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ శనివారం విలేకరులకు తెలియజేశారు. యుద్ధంతో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సంబంధమున్న ఇరాన్, సౌదీ అరేబియా, యుఎఇలు బ్రిక్స్‌లో అదనపు సభ్యులుగా కొనసాగుతున్నాయి. ఈ నెల 12న బ్రిక్స్ షెర్పా సమావేశం వర్చువల్‌గా జరిగినప్పటికీ వేర్వేరు వ్యూహాత్మక ప్రయోజనాలు ఉన్న కారణంగా సభ్య దేశాలు ఏకాభిప్రాయానికి రాలేకపోయాయి. భారత్ అధ్యక్షత వహిస్తున్న బ్రిక్స్ ప్రస్తుత ఘర్షణపై సంయుక్త ప్రకటనను విడుదల చేయలేకపోయింది.

# మైనర్ బాలికపై ముగ్గురు సామూహిక లైంగిక దాడి



**న్యూఢిల్లీ మార్చి 15 (డ్రీమ్ టైమ్స్)**
దేశ రాజధాని ఢిల్లీలో దారుణ ఘటన చోటుచేసుకుంది. నగర కేంద్రంలో నడుచుకుంటూ వెళ్తున్న మైనర్ బాలికను ముగ్గురు యువకులు కారులో బలవంతంగా ఎక్కించుకుని నిర్మానుష్య గోదాంలోకి తీసుకెళ్లి సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. స్పృహలోకి వచ్చాక ఇంటికి చేరుకుని కుటుంబ సభ్యులకు చెప్పడంతో విషయం వెలుగులోకి వచ్చింది. బాధితురాలి తండ్రి ఫిర్యాదుతో పోక్సో చట్టం, బిఎన్ఎస్ సెక్షన్ 376ఎ కింద పోలీసులు కేసు నమోదు చేశారు. సీసీటీవీ ఫుటేజ్, బాధితురాలి ఆధారాలతో నిందితుల కోసం గాలిస్తున్నారు.

# నేను చనిపోలేదు..

స్పందించారు. చేతులను చూపించి కౌంటర్ ఇచ్చారు. దేశం కోసం ప్రాణాలైనా అర్పిస్తానని నెతన్యాహు తేల్చి చెప్పారు. ఈ వీడియోలో నెతన్యాహు తన రెండు చేతులను పైకెత్తి కెమెరాకు తన వేళ్లను చూపిస్తారు. మీరు నా వేళ్లను లెక్కించాలనుకుంటున్నారా? ఇదిగోండి లెక్కించుకోండి అని అందులో అనడం ఉంది. ఈ వీడియోలో ఆయన ఇజ్రాయెల్ పౌరులకు సందేశం ఇచ్చారు. "బయటకు వెళ్లి స్వచ్ఛమైన గాలిని పీల్చుకోండి, కానీ రక్షిత స్థలంలో ఉండండి. మీ మద్దతు నాకు, ప్రభుత్వానికి, ఐడిఎఫ్‌కు, మొసాద్‌కు బలాన్ని ఇస్తుంది. నేను చేయలేని పనులను మేము చేస్తున్నాము. ఈరోజు కూడా ఇరాన్‌ను తీవ్రంగా దెబ్బతీస్తున్నాము. మీరు నన్ను ముందుకు సాగమని చెబుతున్నారా? మీరు కూడా ముందుకు సాగండి" అని నెతన్యాహు అన్నారు. ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధం 16వ రోజుకు చేరుకుంది. ఈ తరుణంలో ఈ వీడియో బయటకు వచ్చింది. గత నెలలో అమెరికా, ఇజ్రాయెల్.. ఇరాన్‌పై సంయుక్త దాడులకు దిగాయి. ఈ దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అలీ ఖమేనీ మరణించారు. ఖమేనీ మృతితో ఇరాన్ ప్రతీకార దాడులకు దిగింది. గల్ఫ్ దేశాల్లో అమెరికా బేస్ లను లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తోంది. అటు ఇజ్రాయెల్ పైనా అటాక్స్ చేస్తోంది. ఇరాన్ ప్రతీకార దాడులతో మిడిల్ ఈస్ట్ లో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి.

# తమిళనాట హీరో విజయ్‌కు బీజేపీ ఆఫర్?

అత్యంత సన్నిహితులు, సలహాదారులుగా ఉన్నవారికి కూడా మింగుడుపడడం లేదు. ఇది కొత్త పార్టీ విశ్వసనీయతపై ప్రభావం చూపుతుందని వారు ఆందోళన చెందుతున్నట్లు తెలిసింది. స్వీయ ఇమేజ్‌తో రాజకీయ ప్రవేశం చేసిన విజయ్.. తమిళనాడు రాజకీయాల్లో తన పార్టీని ప్రత్యామ్నాయ శక్తిగా చూపిస్తున్నారని.. ఈ పరిస్థితుల్లో మరీ ఇంత త్వరగా ఎన్డీఏలో చేరితే.. ప్రతికూలత ఎదురుకావచ్చని వారు అంటున్నట్లు సమాచారం. మరోవైపు, విజయ్ పార్టీతో పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదని మాజీ సీఎం, అన్నాడీఎంకే చీఫ్ ఎడప్పాడి పళనిసామి మరోసారి స్పష్టంచేశారు.

# పుట్టా మహేశ్‌పై చంద్రబాబు సీరియస్

మొదటి తరువాయి



తీసుకున్నట్లు ఆయనపై వచ్చిన ఆరోపణలను, మీడియాలో వచ్చిన కథనాలను పార్టీ సీరియ్‌సగా తీసుకుందని తెలిపారు. 'ఈ పరిణామాలు పార్టీ ప్రతిష్ఠకు తీవ్ర భంగం కలిగించేలా ఉన్నాయి. దీనిపై మీరు పూర్తిస్థాయి వివరణ ఇవ్వాలి.. ఈ అంశంపై సమగ్ర నివేదిక వచ్చేవరకూ పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలి' అని షోకాజ్‌లో పేర్కొన్నారు. ఆరోపణలకు ఐదు రోజుల్లో లిఖితపూర్వక వివరణ ఇవ్వాలని మహేశ్‌కు స్పష్టంచేశారు. దాని ఆధారంగా పార్టీ అధిష్ఠానం అవసరమైన చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

# జగన్‌కు ఏం రోగమొచ్చిందో!

మొదటి తరువాయి

ఆ పథకం తెచ్చిన రాజశేఖర్‌రెడ్డి కొడుకై ఉండి జగన్ బీజేపీని ప్రశ్నించడంలేదు. వైఎస్ బీజేపీని ప్రతి సందర్భంలో వ్యతిరేకిస్తే.. అధికారంలో వచ్చిన వెంటనే మోదీ కాళ్లమీద పడ్డాడు అంటే బీజేపీకి ఎంత బానిసయ్యాడో అర్థం చేసుకోండి. ఈ రాష్ట్రానికి జగన్ తీవ్ర అన్యాయం చేశాడు. కనీసం రాజధాని లేకుండా చేశాడు' అని విమర్శించారు. 'ఉపాధి కింద ఏడాదికి అయ్యే ఖర్చు రూ.86 వేల కోట్లు. ఈ మొత్తాన్ని కాంట్రాక్టర్లకు దోచిపెట్టే పన్నాగం చేస్తున్నారు. ఉపాధికి గ్యారంటీ లేని జీరామ్‌జీ చట్టం తెచ్చారు. జాబ్ కార్డులు తగ్గిస్తున్నారు. ఉపాధి హామీ పథకంలో 90 వాతం నిధులు కేంద్రం ఇచ్చేది. ఇప్పుడు రాష్ట్రాలపై 40 శాతం భారం మోపుతున్నారు. జగన్, చంద్రబాబు పుణ్యామాని రాష్ట్రం ఇప్పటికే రూ.12 లక్షల కోట్ల అప్పుల్లో మునిగి ఉంది. ఇది రాష్ట్రానికి భారం కాదా? దీన్ని అంగీకరించడం చంద్రబాబుకు ఎంతమాత్రం భావ్యం కాదు. రాష్ట్రంపై భారం మోపే పథకానికి సుతరామూ ఒప్పుకోం' అని అన్నారు. బీజేపీ అంటే బాబు, జగన్, పవన్ అని, వీరు ముగ్గురూ వ్యతిరేకించనంత కాలం రాష్ట్రంలో బీజేపీ చాలా బలంగా ఉంటుందని వ్యాఖ్యానించారు. కాగా, హైదరాబాద్‌లో డ్రగ్స్ పార్టీలో దొరికిపోయిన ఏలూరు ఎంపీ పుట్టామహేశ్‌ను పదవి నుంచి తప్పించి, పార్టీ నుంచి సస్పెండ్ చేసి చంద్రబాబు తన చిత్తశుద్ధిని, నిజాయితీని నిరూపించుకోవాన్నారు.

# నేనే తప్పూ చేయలేదు!

మొదటి తరువాయి

కథనాలు వచ్చాయి. వాటినెవరూ నమ్మొద్దు' అని కోరారు. పోలీసు విచారణకు సహకరిస్తానన్నారు. నిజం గెలుస్తుందని.. ఆందోళన చెందవద్దని అభిమానులను కోరారు. తానెలాంటి వ్యక్తినో ఏలూరు ప్రజలకు, టీడీపీ నేతలు, కార్యకర్తలకు తెలుసని.. త్వరలో పూర్తి వివరాలతో ప్రజల ముందుకొస్తానని తెలిపారు.



# మోగిన ఎన్నికల నగారా

మొదటి తరువాయి




అసోం, కేరళం, పుదుచ్చేరిల్లో ఏప్రిల్ 9న పోలింగ్ జరగనుంది. తమిళనాడులో ఏప్రిల్ 23న పోలింగ్ నిర్వహించనున్నారు. ఇక పశ్చిమబెంగాల్ లో రెండు విడతల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. తొలి విడత పోలింగ్ ఏప్రిల్ 23న, రెండో విడత పోలింగ్ ఏప్రిల్ 29న జరుగనుంది. మే 4న నాలుగు రాష్ట్రాలతోపాటు పుదుచ్చేరిలో అసెంబ్లీ ఎన్నికల ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నారు. అలాగే అదే రోజు ఆరు రాష్ట్రాల్లో ఎనిమిది స్థానాలకు జరిగే ఉప ఎన్నిక ఫలితాలు కూడా వెల్లడిస్తారు.

**ముగియనున్న అసెంబ్లీల పదవీకాలం**

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ పదవీకాలం 2026 మే 7తో ముగియనుంది. తమిళనాడు అసెంబ్లీ పదవీకాలం 2026 మే 10తో ముగియనుంది. పుదుచ్చేరి అసెంబ్లీ పదివీకాలం 2026 మే 15తో ముగియనుంది. అసోం అసెంబ్లీ పదవీ కాలం 2026 మే 20తో ముగియనుంది. కేరళం అసెంబ్లీ పదవీకాలం 2026 మే 23తో ముగియనుంది. ఆయా రాష్ట్రాల్లో ఇప్పటికే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియను కూడా ఈసీ పూర్తి చేసింది. క్షేత్ర స్థాయి పరిస్థితులను పర్యవేక్షించేందుకు ఆయా రాష్ట్రాల్లో పర్యటించింది. నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో కలిపి మొత్తం 824 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరుగనుంది. మొత్తం 17.4 కోట్ల మంది ఓటర్లు ఈ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ ఎన్నికల కోసం 2.19 కోట్ల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎన్నికల నిర్వహణ విధుల్లో మొత్తం 25 లక్షల మంది అధికారులు పాల్గొననున్నారు.

**ఆరు రాష్ట్రాల్లో ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు బైపోల్స్**

దేశంలోని ఆరు రాష్ట్రాల్లో ఖాళీ అయిన ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. పోండా (గోవా), ఉమ్రేత్ (గుజరాత్), బాగల్ కోట్, దావణగెరె సౌత్ (కర్నాటక), రాహురి, బారామతి (మహారాష్ట్ర), కొరిడాంగ్ (నాగాలాండ్), ధర్మనగర్ (త్రిపుర) నియోజకవర్గాలకు ఉప ఎన్నిక జరగనుంది. ఇందులో కర్నాటక, నాగాలాండ్, త్రిపుర రాష్ట్రాల్లో ఖాళీ అయిన నాలుగు స్థానాలకు ఒక విడతలోనూ, గుజరాత్, మహారాష్ట్ర, గోవా రాష్ట్రాల్లో ఖాళీ అయిన నాలుగు స్థానాలకు ఒక విడతలోనూ ఎన్నిక జరగనుంది.

కర్నాటక, నాగాలాండ్, త్రిపురలో నాలుగు స్థానాలకు షెడ్యూల్
గెజిట్ నోటిఫికేషన్ విడుదల: మార్చి 16 (సోమవారం)
నామినేషన్ల దాఖలు గడువు: మార్చి 23 (సోమవారం)
నామినేషన్ల పరిశీలన: మార్చి 24 (మంగళవారం)
నామినేషన్ల ఉపసంహరణ గడువు: మార్చి 26 (గురువారం)
పోలింగ్: ఏప్రిల్ 9 (గురువారం)
ఓట్ల లెక్కింపు: మే 4 (సోమవారం)

గుజరాత్, మహారాష్ట్ర, గోవాలో నాలుగు అసెంబ్లీ స్థానాలకు షెడ్యూల్
గెజిట్ నోటిఫికేషన్ విడుదల : మార్చి 30 (సోమవారం)
నామినేషన్ల దాఖలు గడువు: ఏప్రిల్ 6 (సోమవారం)
నామినేషన్ల పరిశీలన: ఏప్రిల్ 7 (మంగళవారం)
నామినేషన్ల ఉపసంహరణ గడువు: ఏప్రిల్ 9 (గురువారం)
పోలింగ్: ఏప్రిల్ 23 (గురువారం)
ఓట్ల లెక్కింపు: మే 4 (సోమవారం)

# మద్యం కేసు'ను బదిలీ చేయడం కుదరదు

మొదటి తరువాయి

కేజ్రీవాల్, సిసోడియా, కల్వకుంట్ల కవిత సహా 23 మందిని నిర్దోషులుగా పేర్కొంటూ రౌస్ అవెన్యూ కోర్టు ఫిబ్రవరి 27న తీర్పునిచ్చింది. ఆ తీర్పును సీబీఐ ఢిల్లీ హైకోర్టులో సవాల్ చేసింది. ఆ పిటిషన్ జస్టిస్ స్వర్ణకాంత శర్మ నేతృత్వంలోని ధర్మాసనం ఎదుట విచారణకు వచ్చింది. ట్రయల్ కోర్టు వ్యాఖ్యలపై జస్టిస్ శర్మ స్టే విధించారు. ఆ కేసు సోమవారం విచారణకు రానుంది. ఈ నేపథ్యంలో కేసు విచారణను మరో ధర్మాసనానికి బదిలీ చేయాలని కేజ్రీవాల్ విజ్ఞప్తి చేశారు. "మార్చి 9న జస్టిస్ శర్మ ఎటువంటి బలమైన కారణాలు చూపకుండానే ట్రయల్ కోర్టు వ్యాఖ్యలపై స్టే విధించారు. ఈ కేసులో ఈడీ పార్టీ కానప్పటికీ పీఎంఎల్ఏ విచారణను వాయిదా వేయాలని ట్రయల్ కోర్టును ఆదేశించడం అనుమానం కలిగిస్తోంది. గతంలో జస్టిస్ శర్మ ఇటువంటి నిర్ణయాలు తీసుకున్నప్పుడు సుప్రీంకోర్టు తప్పుపట్టింది. ఈ కేసులో న్యాయమూర్తికి ముందే ఏదో ఒక అభిప్రాయం ఉన్నట్లు అనుమానం కలుగుతోంది. కాబట్టి కేసును నిష్పక్షపాతంగా విచారించే మరో ధర్మాసనానికి మార్చండి" అని కేజ్రీవాల్ విజ్ఞప్తి చేశారు. ఆయన అభ్యర్థనను హైకోర్టు తోసిపుచ్చింది. ప్రస్తుత రోస్టర్ ప్రకారం ఈ పిటిషన్‌ను జస్టిస్ శర్మకే కేటాయించామని, విచారణ నుంచి తప్పుకోవాలా? లేదా? అనేది న్యాయమూర్తే నిర్ణయించుకోవాలని ఢిల్లీ హైకోర్టు సీజే జస్టిస్ దేవేంద్రకుమార్ స్పష్టం చేశారు. దీనిపై కేజ్రీవాల్, సిసోడియాలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

# మరో జలసంధి మూసివేత?

మొదటి తరువాయి

ఇది ప్రపంచ వాణిజ్యానికి విఘాతంగా మారవచ్చు! గత రెండు వారాలుగా జరుగుతున్న ఇరాన్, ఇజ్రాయెల్-అమెరికా యుద్ధంలో నిశ్శబ్దంగా ఉన్న యెమెన్ కేంద్రంగా పనిచేసే మిలిటెంట్ గ్రూపు 'హౌతీలు' కూడా కదన రంగంలోకి దూకేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. హౌతీలు ఇరాన్ యుద్ధంపై తాజాగా కీలక ప్రకటన చేశారు. 'ట్రిగ్గర్‌పై వేళ్లు సిద్ధంగా ఉన్నాయి. పరిణామాలకు అనుగుణంగా అవసరమైతే ఏ క్షణంలోనైనా రంగంలోకి దూకేందుకు సిద్ధంగా ఉన్నాం' అని స్పష్టం చేశారు. ఈ మేరకు హౌతీ నేత అబ్దుల్ మాలిక్ ప్రకటన చేసినట్లు వాల్ స్ట్రీట్ జర్నల్ కథనం పేర్కొంది. ఇది బాబ్ ఎల్-మన్‌దెబ్ జలసంధి దిగ్బంధనానికి దారితీయవచ్చని హెచ్చరించింది.

# మతసామరస్యంతోనే రాష్ట్ర అభివృద్ధి

మొదటి తరువాయి

హైదరాబాద్ ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మహమ్మద్ అజహరుద్దీన్, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ,సుదర్శన్ రెడ్డి, హర్కర వేణుగోపాల్, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి ,అసదుద్దీన్ ఒవైసీ, మైనార్టీ కార్పొరేషన్ చైర్మెన్ ఒబేదుల్లా కొత్వాల్, ముస్లిం మత పెద్దలు జామియా నిజామియా అమీర్ మౌలానా ముఫ్తీ ఖలీల్ అహ్మద్ సాహెబ్, మౌలానా ముఫ్తీ సయీద్ సాదిఖ్ మొహియుద్దీన్, మౌలానా రిజ్వాన్ ఖురేషి (మక్కా మస్జిద్ ఖతీబ్), మౌలానా హాఫీజ్ పీర్ ఖాలిక్ అహ్మద్ సబీర్, మౌలానా ముఫ్తీ గియాస్ అహ్మద్ రషాది, మౌలానా సయ్యద్ నిసార్ హుస్సేన్, మౌలానా ఖాలిద్ సైఫుల్లా రెహ్మానీ, డా. అహ్సాన్ అలీ హమూమీ, సయ్యద్ సాదతుల్లా హుస్సైనీ, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల చైర్మెన్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ..మైనార్టీల సంక్షేమానికి తమ కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందనీ, ముస్లింలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని తెలిపారు. అజహరుద్దీన్‌కు మంత్రి పదవి, సీనియర్ నేత షబ్బీర్ అలీకి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పదవులు ఇచ్చామనీ, ఎనిమిది మంది మైనార్టీ నేతలకు కార్పొరేషన్ చైర్మెన్ పదవులు ఇచ్చామని వివరించారు. క్రికెటర్ సిరాజ్‌కు డీఎస్పీ, బాక్సర్ నిఖత్ జరీన్‌కు రూ.2 కోట్లు ఇచ్చి ప్రోత్సహించామని గుర్తుచేశారు. ప్రభుత్వ పథకాల్లో ముస్లింలకు తగిన ప్రాధానత్య ఇస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ ప్రతి కార్యక్రమంలో మైనార్టీలకు సింహ భాగం ఇస్తున్నామని తెలిపారు. మైనార్టీ, మెజార్టీ అనే తేడా లేకుండా అంతా కలిసిమెలిసి దేశాన్ని ముందుకు తీసుకెళ్దామని పిలుపునిచ్చారు. వైఎస్ఆర్ హయాంలో మైనార్టీలకు కాంగ్రెస ప్రభుత్వం నాలుగు శాతం రిజర్వేషన్లు కేటాయించడం వల్ల ఎంతో ముస్లిం పిల్లలు డాక్టర్లు, ఇంజినీర్లు అయ్యారని గుర్తుచేశారు. మీ ఆశీస్సులు ప్రభుత్వానికి కావాలన్నారు. మతాల మధ్య చిచ్చు పెట్టడానికి కొందరు ప్రయత్నాలు చేస్తున్నారనీ, అప్రమత్తంగా ఉంటూ కలిసి మెలసి తెలంగాణ ను ముందుకు తీసుకెళ్దామని పిలుపు నిచ్చారు. దేశంలోనే తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని హామీనిచ్చారు.

# లైఫ్ సైన్సెస్ రంగంలో 300 కోట్ల పెట్టుబడులు

మొదటి తరువాయి



లభిస్తాయని తెలిపారు. ఆదివారం సచివాలయంలో తనతో సమావేశమైన రెండు కంపెనీల సీఈవోలు పెట్టుబడులకు అంగీకరించారని చెప్పారు. "కేంబ్రిడ్జ్ ఐసోటోప్ లేబొరేటరీస్, కెమ్‌తత్వల భాగస్వామ్యం అంతర్జాతీయ కంపెనీలకు రాష్ట్రంపై ఉన్న ప్రగాఢ విశ్వాసాన్ని ప్రతిబింబిస్తోంది. ఈ పెట్టుబడి ద్వారా అధునాతన కెమిస్ట్రీ, మెటీరియల్స్ రంగాల్లో రాష్ట్ర సామర్థ్యం మరింత పెరుగుతుంది. ఈ అత్యాధునిక తయారీ కేంద్రంలో ఐసోటోప్ లేబుల్డ్ కాంపౌండ్స్ ఉత్పత్తి అవుతాయి. ప్రాజెక్టు పూర్తయితే దేశం వీటి దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించుకోగలుగుతుంది" అని శ్రీధర్ బాబు వివరించారు.

# సంపాదకీయం

## అసెంబ్లీలో ప్రధాన సమస్యలు అజెండా కావాలి !



అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు నేటి నుంచి ప్రారంభం కాబోతున్నాయి. సమస్యలు అనేకం ఉన్నాయి. సమస్యలపై చిత్తశుద్ధితో చర్చించాలి. ప్రజల కోణంలో సమస్యలపై చర్చలు జరగాలి. అంతే తప్ప అధికార, విపక్షాల మాటల యుద్ధానికి అసెంబ్లీ వేదిక కారాదు. తెలంగాణ ఏర్పాడి 12 ఏళ్లు కావస్తున్నా ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయి. నాయకులు బాగుపడుతున్నారే తప్ప ప్రజలు బాగు పడడం లేదు. జీతాలకు డబ్బులు లేవు. ఉన్న డబ్బులు మిత్తీలకు సరిపోవడం లేదు. ట్రిలియన్ ఎకానమీ మాటలు మాట్లాడే ముందు, అప్పులను కంట్రోల్ చేయడం, దుబారా ఖర్చులను తగ్గించడం, ఉయిత పథకాలపై సమీక్షించడం అవసరం. ఖమ్మం జిల్లా వెలుగమట్లలో అన్యాయంగా పేదల ఇళు ్ళ కూల్చి వారిని రోడ్డున పడేశారు. దానికి సమాధానం చెప్పాలి. ముగ్గురు మంత్రులు ఉన్న జిల్లాలో ఇంతటి ఘోరం జరగడం దుర్మార్గం కాకపోతే మరోటి కాదు. అందులో కేవలం ఓ 300 పైచిలుకు మందికి పట్టాలు ఇచ్చి చేతులు దులిపేసుకున్నారు. ఇల్లున్న వారందరినీ కూర్చుండబెట్టి చర్చిస్తే సమస్య వచ్చేది కాదు. దీనిపై సిఎం రేవంత్ రెడ్డి ఇప్పటి వరకు ఎలాంటి ప్రతిస్పందన వ్యక్తం చేయలేదు. ఇకపోతే ప్రభుత్వ ప్రధాన ఎజెండాగా మూసీ ప్రక్షాళన ముందుకు వచ్చింది. మూసీని ప్రక్షాళన చేయాల్సిందే. అక్రమాలను తొలగించాల్సిందే. హైదరాబాద్‌కు విముక్తి కలగించాల్సిందే. దీనిపై పారదర్శకత ముఖ్యం. గతంలో కాళేశ్వరం నిర్మించిన కెసిఆర్ ఎలాంటి పారదర్శక లేకుండా నిర్మాణం చేయడం వల్ల లక్షకోట్లు గోదాట్లో పోసినట్లు అయ్యింది. ప్రజలు చెమటోడ్చి కడుతున్న పన్నులను ఇలా దుబారా చేయడం క్షమించరాని నేరం. ఇప్పుడు మూసీ ప్రక్షాళన కూడా అలా కాకూడదు. అందువల్ల దీనిప అఖిలపక్షంతో పాటు, పర్యావరణవేత్తలతో కమిటీలు వేసి చర్చించాలి. అలాగేఅసెంబ్లీలో సమగ్రంగా చర్చించాలి. నిర్మొహమాటంగా ఎలా ప్రాజెక్టును ముందుకు తీసుకుని వెళ్లాలనుకుంటున్నారో అసెంబ్లీ ద్వారా ప్రజలకు తెలియ చేయాలి. లండన్, దక్షిణ కొరియా, పారిస్, సింగపూర్, దుబాయ్, జపాన్ ఇలా అనేక రివర్ ఫ్రంట్ ప్రాజెక్టుల స్ఫూర్తితో మూసీ నదీ పరీవాహకం ప్రక్షాళనతో పాటు భారీ ఎత్తున ఆకాశహర్మ్యాల మధ్య వెలుగులు విరజిమ్మితే అంతకంటే కావాల్సిందేముంది. అయితే ఇది ఎంతవరకు సాధ్యమో ఆలోచించాలి. మూసీలో ఉన్న శ్మశాన వాటికలు, పక్కను ఉన్న ప్రార్థనా మందిరాలు తొలగంచకుండా ముందుకు సాగడం కష్టం.బాపూఘాట్ నుంచి గౌరెల్లి వరకు 200 మీటర్ల వెడల్పుతో విస్తరించనున్న నదికి రెండువైపులా హోటళ్లు, రెస్టారెంట్లు, వినోద కేంద్రాలు, రాత్రి మార్కెట్లతో జిగేల్ మనిపించేందుకు రేవంత్ సర్కార్ రంగం సిద్ధం చేసింది. ఈ మేరకు ఇచ్చిన మూసీ సుందరీకరణ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చూస్తే అద్భుతంగా ఉంది. కొత్త చరిత్రను లిఖించేందుకు పరీవాహకంలోని నిరుపేదలంతా తమ ఇండ్లు త్యాగం చేయాలని పిలుపు నిచ్చింది. ఈ క్రమంలో ఇక్కడ నివిస్తున్న పేదలు కావచ్చు, ఆక్రమణదారులు కావచ్చు వారిని తరలిస్తే ప్రత్యామ్నాయ స్థలాలు చూపాలి. భూములు, ఇండ్లు కోల్పోతున్న బాధితుల గోడు పట్టించుకోవాలి. ప్రాజెక్టు సమగ్రంగా ముందుకు సాగేందుకు పర్యావరణవేత్తలు, మేధావుల సలహాలు తీసుకుని సాగాలి.పెట్టుబడులు రాబట్టి నైట్ మార్కెట్‌తో మూసీ పరీవాహకాన్ని రియల్ వ్యాపారంతో కూడిన ఆర్థిక కేంద్రంగా మార్చేందుకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందన్న ఆరోపణలపై గట్టిగా సమాధానం ఇవ్వాలి. జంట జలాశయాల నుంచి గౌరెల్లి వరకు 55 కిలోమీటర్ల మూసీ సుందరీకరణకు నది రెండువైపులా బఫర్‌జోన్ వరకు కూల్చివేసే ఇండ్లు, నిర్మాణాలపై కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి. ముందుగా వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలి. వారికి కొత్తగా ఇళ్లు కట్టి ఇవ్వాలి. మూసీ ప్రాజెక్టుకు మొత్తంగా 3 వేలకు పైగా ఎకరాలు సేకరించి, 10,017 ఇండ్లే కూల్చివేయనున్నట్టు ప్రభుత్వం 2025, డిసెంబర్‌లో గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. కేసీఆర్ ప్రభుత్వం మూసీ ప్రక్షాళన కోసం ఏటా ఐదు టీఎంసీల గోదావరి జలాలను జంట జలాశయాలకు తరలించాలనే ప్రణాళిక వేసింది. కాంగ్రెస్ మల్లన్నసాగర్ నుంచి 20 టీఎంసీలు తరలించి అందు లో 15 టీఎంసీలను నగర తాగునీటి కోసం, మిగిలిన ఐదు టీఎంసీలు మూసీ ప్రక్షాళనకు మళ్లిస్తామని చెప్పింది. ఆ మేరకు టెండర్లు పూర్తి చేసి పనులు కూడా అప్పగించింది. కానీ అది అమల్లోకి రాలేదు. సరికదా కాళేశ్వరంతో భారీగా దోపిడీ ప్రాజెక్ట్ తెరముందుకు వచ్చింది. ఇప్పుడది గుదిబండగా మారింది. మూసీ సుందరీకరణ పేరిట సర్కార్ బఫర్ జోన్‌ను కూడా చెరపట్టేందుకు సిద్ధమైందని పీపీటీలో తేలింది. మూసీ బఫర్ జోన్ పరిధిలోనే మధు పార్క్ రిడ్జ్ అపార్ట్‌మెంట్ ఉన్నదనీ, ఈ భవనమే అక్రమమని, దాన్ని ఖాళీ చేయాలని సర్కార్ చెప్తున్నది. అదే బఫర్ జోన్‌లో భారీ నిర్మాణాలకు ప్రణాళికలు రూపొందించింది. మూసీ మధ్యలోనే గాంధీ సరోవర్ పేరిట అతిపెద్ద టవర్, ఇతర భవనాలు కట్టనున్నట్టు పీపీటీ ద్వారా స్పష్టమైంది. ప్రాజెక్టు విషయంలో మధు రిడ్జ్ అపార్ట్‌మెంట్‌కు వర్తించిన బఫర్ జోన్ నిబంధనలు, రివర్ బెడ్‌లోనే కడుతున్న భారీ నిర్మాణాలకు, పక్కనే ఉండే భారీ రాట్నం, 20 అంతస్తుల్లో నిర్మించే భవనాలకు వర్తించవా? అని నిపుణులు ప్రశ్నిస్తున్నారు. అలాగే నార్సింగ్‌లో కడుతున్న బహుళ అంతస్తు మూసీలోనే ఉన్నా ఎందుకు పట్టించుకోవడం లేదని ఆందోళనలు చేశారు. కవిత ఇక్కడ ధర్నా కూడా చేపట్టారు. ఇవన్నీ కూడా చర్చించాల్సిన అంశాలు. ప్రభుత్వం దాపరికం లేకుండా అన్ని విషయాలు అసెంబ్లీ ముందు పెట్టాలి. సమగ్రంగా చర్చించాలి. వీటికి సమాధానం కూడా చెప్పాలి.

# కేరళ ఎన్నికలకు సిపిఎం సిద్ధం

**-81 మందితో తొలిజాబితా విడుదల**
**-54 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలకు సీట్లు**



**తిరువనంతపురం మార్చి 15 (డ్రీమ్ టైమ్స్)**
కేరళలో చారిత్రాత్మక లక్ష్యాన్ని కొనసాగించడానికి, ఏప్రిల్ 9న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల కోసం సిపిఎం తన అభ్యర్థుల జాబితాను ప్రకటించింది. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి ఎంవి గోవిందన్ తిరువనంతపురంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఈ జాబితాను ప్రకటించారు. ప్రపంచ ప్రఖ్యాత స్థాయిలో సంక్షేమ, అభివృద్ధి ప్రాజెక్టులను అమలు చేస్తూ గత దశాబ్ద కాలం నుంచి కేరళను నడిపిస్తున్న ముఖ్యమంత్రి పినరయి విజయన్, ఫుట్‌బాల్‌లో దేశానికి గర్వకారణంగా నిలిచిన మాజీ అంతర్జాతీయ ఫుట్‌బాల్ ఆటగాడు షరఫ్ అలీతో సహా 81 మంది ఈ జాబితాలో ఉన్నారు. ఈ ఎన్నికల్లో ద్వారా పోటీలోకి ఏకైక సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు పినరయి విజయన్. 11 మంది మంత్రులు, 54 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలు కూడా బరిలో ఉన్నారు. కెకె శైలజ (మాజీ మంత్రి), కెఎన్ బాలగోపాల్ (ఆర్థిక మంత్రి), పి. రాజీవ్ (పరిశ్రమల మంత్రి), టిపి రామకృష్ణన్ (ఎల్‌డిఎఫ్ కన్వీనర్) తదితర సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఈ జాబితాలో ఉన్నారు. మహిళా అభ్యర్థుల్లో కెకె శైలజ, ఆర్.బిందు (ఉన్నత విద్యాశాఖ మంత్రి), కె.శాంతకుమారి (ఎమ్మెల్యే), దలీమా జోజో (ఎమ్మెల్యే), యు.ప్రతిభ (ఎమ్మెల్యే), వీణా జార్జ్ (ఆరోగ్యశాఖ మంత్రి), ఒఎస్ అంబికా (ఎమ్మెల్యే), పికె శ్యామల (న్యాయవాది), ఎంబి షైనీ, పుష్పా దాస్ ఉన్నారు. పోటీ చేస్తున్న ఇతర మంత్రుల్లో ఒఆర్ ఖేలు, మహమ్మద్ రియాస్, రాజేష్, డాక్టర్ . బిందు, వాసవన్, సాజి చెరియన్, వీణా జార్జ్, శివన్‌కుట్టి ఉన్నారు. డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి వికె సనోజ్ కూడా పోటీలో ఉన్నారు. కొంతమంది స్వతంత్ర అభ్యర్థులకు సిపిఎం మద్దతు ఇచ్చింది. కొడువల్లి, కొండొట్టి, తిరుర్, పాలక్కాడ్‌లకు స్వతంత్ర అభ్యర్థులను తర్వాత ప్రకటిస్తారు. 2021లో 10 మంది మహిళా అభ్యర్థులకు అవకాశం కల్పించగా, ఈ ఎన్నికల్లో 12 మందికి అవకాశం కల్పించడం విశేషం.

---

# మీ యుద్ధ నౌకల్ని పంపండి.. హోర్ముజ్ జలసంధిని ఓపెన్ చేద్దాం..

**ప్రపంచ దేశాలకు అమెరికా పిలుపు**



**న్యూఢిల్లీ మార్చి 15 (డ్రీమ్ టైమ్స్)**
ఇరాన్ యుద్ధం నేపథ్యంలో హోర్ముజ్ జలసంధిని ఆ దేశం మూసేసిన సంగతి తెలిసిందే. దీంతో అనేక దేశాలకు ఈ జలసంధి నుంచి చమురు సహా పలు ఉత్పత్తుల రవాణా నిలిచిపోయింది. ఇండియా వంటి కొన్ని దేశాల నౌకలను మాత్రమే ఇరాన్ అనుమతిస్తోంది. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కీలక ప్రకటన చేశారు. హోర్ముజ్ జలసంధిని తెరిచేందుకు, నౌకల రవాణా సజావుగా జరిగేందుకు ప్రపంచ దేశాలు తమ యుద్ధ నౌకల్ని పంపాలని ట్రంప్ కోరాడు.హోర్ముజ్ జలసంధి ప్రపంచవ్యాప్తంగా ఉన్న జల, సముద్ర రవాణాలో అత్యంత కీలకం. ఇక్కడి నుంచి అనేక దేశాలకు చమురు సహా ఆహారం, ఇతర ఉత్పత్తులు రవాణా అవుతుంటాయి. ఇది ఇరాన్ అధీనంలో ఉంటుంది. ఇప్పుడు ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడి నేపథ్యంలో ఈ జలసంధిని ఇరాన్ మూసేసింది. నౌకల్ని కదలనీయడం లేదు. అలాగే, ఇక్కడి నౌకలపై ఇరాన్, అమెరికా పరస్పరం దాడులు చేసుకుంటున్నాయి. దీంతో ఈ మార్గంలో రవాణా నిలిచిపోవడంతో అనేక దేశాలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. గల్ఫ్ దేశాల నుంచి చమురు రవాణా జరగడం లేదు. ఈ నేపథ్యంలో ఇక్కడి నుంచి రవాణా చేసే నౌకలకు అండగా తమ యుద్ధ నౌకలు వస్తాయని ట్రంప్ తెలిపాడు. అంతేకాదు.. ఈ జలసంధి మార్గంలో రవాణా సక్రమంగా జరిగేలా ప్రపంచ దేశాలు తమ యుద్ధ నౌకల్ని పంపాలని కూడా ట్రంప్ కోరాడు. ముఖ్యంగా అమెరికా మిత్ర దేశాలు యుద్ధ నౌకల్ని పంపాలని విజ్ఞప్తి చేశాడు. మరోవైపు ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా చమురు సంక్షోభం నెలకొంటున్న వేళ ఇరాన్ కీలక నిర్ణయం తీసుకుంది. హోర్ముజ్ జలసంధి నుంచి ఇకపై వివిధ దేశాలకు చెందిన చమురు నౌకల్ని అనుమతించాలని నిర్ణయించింది. అయితే, ఆ నౌక చైనా కరెన్సీ అయిన యువాన్‌లో ట్రేడింగ్ చేయాలని సూచించింది. అలాగే, ఇజ్రాయెల్, అమెరికా నౌకల్ని అనుమతించేది లేదని తెలిపింది.


# 'కాన్షీరామ్‌కు భారతరత్న ఇవ్వాలి'..

**ప్రధాని మోదీకి రాహుల్‌గాంధీ లేఖ**



**న్యూఢిల్లీ మార్చి 15 (డ్రీమ్ టైమ్స్)**
బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకుడు కాన్షీరామ్ కు మరణానంతరం భారతరత్న పురస్కారం ప్రదానం చేయాలని ప్రధాని నరేంద్ర మోదీ (చ్మీతీవసతీఖు వీశీసఱ) ని లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కోరారు. ఈ మేరకు ఆదివారం ఆయన ప్రధానికి లేఖ రాశారు. కాన్షీరామ్ జయంతిని పురస్కరించుకుని, ఆయన సేవలను స్మరించుకుంటూ ఈ విజ్ఞప్తి చేస్తున్నట్టు పేర్కొన్నారు.భారత రాజకీయాల స్వరూపాన్నే కాన్షీరామ్ మార్చారని రాహుల్‌గాంధీ తన లేఖలో కొనియాడారు. ఉద్యమాల ద్వారా బహుజనుల్లో, పేదల్లో రాజకీయ చైతన్యం నింపారని తెలిపారు. బహుజనుల ఓటు, గళం, ప్రాతినిధ్యం ఎంతో ముఖ్యమని గుర్తుచేశారని, ఈ దేశం అందరిదీ అని చాటిచెప్పారని వివరించారు. ఆయన కృషివల్లే ఎందరో అణగారిన వర్గాల ప్రజలు రాజకీయాలను న్యాయం, సమానత్వం సాధించే మార్గంగా చూడటం ప్రారంభించారని లేఖలో రాశారు.ప్రతి భారతీయుడికి రాజ్యాంగం సమానత్వం, గౌరవం, భాగస్వామ్యం కల్పించిందని, ఆ హామీలను సమాజంలో అట్టడుగున ఉన్నవారికి అందించేందుకు కాన్షీరామ్ తన జీవితాన్ని అంకితం చేశారని రాహుల్ కీర్తించారు. ఇటీవల లక్నోలో జరిగిన 'సామాజిక్ పరివర్తన్ దివస్' కార్యక్రమంలోనూ ఈ డిమాండ్‌కు బలమైన మద్దతు లభించిందని ప్రధానికి రాసిన లేఖలో ప్రస్తావించారు. 2027లో యూపీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో.. రాహుల్ ఈ అంశాన్ని లేవనెత్తడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.కాన్షీరామ్‌కు భారతరత్న ప్రకటించడం ఆయన దేశానికి చేసిన సేవలకు దక్కే నిజమైన గౌరవమని రాహుల్‌గాంధీ ప్రధానికి రాసిన లేఖలో అభిప్రాయపడ్డారు. ఆయనను సాధికారతకు చిహ్నంగా భావించే కోట్లాది మంది ఆకాంక్షలను నెరవేర్చినట్టు అవుతుందని రాహుల్ తన లేఖను ముగించారు. అయితే, రాహుల్ డిమాండ్‌పై బీఎస్పీ అధినేత్రి మాయావతి విమర్శలు గుప్పించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వంటి దళిత ఐకాన్‌ల గుర్తింపు విషయంలో కాంగ్రెస్ పార్టీ గత చరిత్రను ఆమె నిలదీశారు.

# ఇస్ఫహాన్‌లోని ఇరాన్ అణుకేంద్రంపై వైమానిక దాడులు



**న్యూఢిల్లీ మార్చి 15 (డ్రీమ్ టైమ్స్)**
ఇరాన్ దేశానికి చెందిన అత్యంత కీలకమైన అణుకేంద్రంపై ఇజ్రాయెల్, అమెరికా దేశాలు వైమానిక దాడులకు పాల్పడ్డాయి. అణుకేంద్రం ఉన్న ఇస్ఫహాన్ నగరంపై అమెరికా-ఇజ్రాయెల్ విమానాలు విరుచుకుపడుతున్నాయి. ఆదివారం ఉదయం నుంచి ఇస్ఫహాన్‌లోని వివిధ ప్రదేశాల్లో భారీ పేలుళ్లు వినిపించాయని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. చాలాచోట్ల భారీ ఎత్తున నల్లపొగ ఆకాశాన్ని కమ్మేసింది. అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు చాలా తక్కువ ఎత్తులో ఎగురుతూ దాడులు చేసినట్లు స్థానికులు చెబుతున్నారు. అదేవిధంగా పశ్చిమ టెహ్రాన్‌లోని ఇరాన్ స్పేస్ రిసెర్చ్ సెంటర్‌పై కూడా అమెరికా-ఇజ్రాయెల్ దళాలు దాడులు చేశాయి. ఇరాన్ తనకు అవసరమైన శాటిలైట్ ఇంటెలిజెన్స్ మ్యాపింగ్ సమాచారాన్ని అక్కడి నుంచే సేకరిస్తుంది. ఇదిలావుంటే ఇరాన్‌పై దాడులకు అమెరికా తన వద్ద ఉన్న బి-52 బాంబర్ విమానాన్ని పంపినట్లు తెలుస్తోంది. ఇది దాదాపు 38 టన్నుల బాంబులను తీసుకెళ్లగలదు. దీనికి సంబంధించిన వీడియోను సెంట్రల్ కమాండ్ తన ఎక్స్ ఖాతాలో పోస్టు చేసింది.ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లో ఆదివారం ఉదయం దాదాపు 20 నిమిషాల వ్యవధిలోనే 20 భారీ పేలుళ్లు వినిపించినట్లు స్థానికులు వెల్లడించారు. ముఖ్యంగా నగరంలోని ఎయిర్‌పోర్టు వద్ద ఇవి చోటు చేసుకున్నట్లు చెబుతున్నారు.

# నిజాయితీగా ఉండడం మనిషి సహజ లక్షణం






## -రిటైర్డ్ జడ్జి శివప్రసాద్

**నంద్యాల ప్రతినిధి, మార్చి 15 (డ్రీమ్ టైమ్స్)**
ప్రభుత్వ కార్యాలయాలకు చట్టంపై గౌరవంతోనే వస్తారని, అధికారుల వద్దకు ఆ వ్యక్తి ఎంత కష్టంతో వచ్చాడు అన్న విషయాన్ని తెలుసుకొని తన ధర్మాన్ని నిలబడేందుకు కృషి చేయాలని రిటైర్డ్ జడ్జి శివప్రసాద్ సూచించారు. లక్ష్యసాధనలో తల్లిదండ్రుల కృషి ఎంతో ఉంటుందని, ఆదర్శంగా నిలిచి ఉత్తమమైన సేవలు అందించిన రోజున ఆ తల్లిదండ్రులకు గౌరవం లభిస్తుందని చెప్పారు. ఇటీవల గ్రూపు వన్, యూపీఎస్సీలో విజయం సాధించిన మౌనిక, లలిత లతోపాటు జాతీయ స్థాయిలో ఫెన్సింగ్ క్రీడలో రాణించి పథకాన్ని సాధించిన చిన్మయి శ్రేయలకు నంద్యాల పట్టణంలోని జయంత ఫంక్షన్ హాల్ లో ఆదివారం సన్మాన సభ నిర్వహించారు. సీనియర్ న్యాయవాది వి. రామచంద్రరావు, గోళ్ళ జయకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి సహనం ఎంత అవసరమని, ఎదుటి వారి కష్టం తెలుసుకొని అక్కడి పరిణామాన్ని సరిదిద్దడానికి ఉద్యోగం ఇచ్చారన్న విషయాన్ని గుర్తు చేసుకోవాలన్నారు. ఉద్యోగం వచ్చిందని, నిజాయితీగా ఉన్నామంటూ పెడసరిగా వ్యవహరించరాదని, కార్యాలయానికి చిరునవ్వుతో వెళ్లి వచ్చిన వారి కష్టాన్ని తెలుసుగలగాలని హితవు పలికారు. భారతదేశం సంస్కృతి,




సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనమని, దేశవన్నత్యాన్ని ప్రపంచ దేశాలకు చాలు చెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అని కొనియాడారు. ప్రపంచంలో అత్యంత పొడవైన, లోతైన నదులు ఏంటని అడిగితే నైలునది, అమెజాన్ నది అని చెబుతుంటారని, కనీసం ఆ నదుల్లో స్నానం చేశామని చెప్పలేని పరిస్థితి అని తెలిపారు. కానీ భారతదేశంలోని పవిత్ర గంగా నదిలో మునక ఎంత పవిత్రమైందని చెప్పారు. కోట్లాదిమంది దేశంలోని గంగా నదిలో స్నానమాచరిస్తున్నారని, ఆ గొప్పదనం భారత దేశానికి చెందుతుందని తెలియజేశారు. మంచినీరు తాగినప్పుడు సుఖంగా ఉంటుందని, ఆ నీటిలో రుచి ఉంటుందని చెప్పారు. కుంభమేళా తర్వాత ఆరు లక్షల మందికి పైగా ఇతర దేశాల నుంచి వచ్చి ఇక్కడ స్థిరపడ్డారని తెలిపారు. సక్సెస్ అంటే ఏమిటో స్వామి వివేకానంద సేవలు, ఇన్ఫోసిస్ సంస్థ సేవలను ఉదాహరించారు. ప్రపంచానికి తెలియకుండానే సక్సెస్ అంటే ఏమిటో ప్రపంచానికి చూపించిన మహనీయుడు స్వామి వివేకానందుడు అని ప్రశంసించారు. భారతదేశంలో భూమాతను ఎంతో గౌరవిస్తామని, అమ్మ.. నీ మీద కాలు మోపుతున్నాము తల్లి.. చేయరాని తప్పులు చేస్తున్నాము.. నీవు లేకపోతే నాకు మనుగడే లేదు తల్లి.. నన్ను క్షమించు అంటూ భూమాతకు మొక్కుతామని, ఈ సంస్కృతి ప్రపంచంలోనే కేవలం ఒక్క భారతదేశంలోనే ఉందని తెలియజేశారు. వృత్తిని నిర్వహిస్తున్నామనే భావన ప్రతిక్షణం లో గుర్తుకు రావాలని, ధర్మంపై జాగ్రత్తగా ఉంటూ ధర్మాన్ని నిలబెట్టడం కోసమే జీవించాలన్నారు. 2047వ సంవత్సరానికి ప్రపంచంలోనే భారతదేశం అన్ని రంగాల్లో అత్యున్నత స్థానంలో ఉండాలని, ఆదర్శంగా ఉన్న భారతదేశంలో చూసి వికసిత్ అని వాడుకులకి రావాలని, ఈ స్థానానికి భారతదేశ చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. భారతదేశాన్ని అత్యున్నతమైన సమాజంగా తీర్చిదిద్దడానికి ఈనాడు మహిళలు కంకణం కట్టుకోవాలని, భారతదేశ గౌరవాన్ని కాపాడేందుకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. నంద్యాల జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చిన మౌనిక, లలిత, చిన్నారి పబ్బతి చిన్మయి శ్రేయ మాట్లాడుతూ తమ విజయానికి తమ తల్లిదండ్రులు ముందుండి ప్రోత్సహించారని, వారి సహకారంతోనే ఈ విజయాన్ని సాధించగలిగామని తెలిపారు. అనంతరం గ్రూప్ వన్, యూపీఎస్సీ లతోపాటు ఫెన్సింగ్ క్రీడలో విజయాన్ని సాధించి జిల్లాకు వన్నెతెచ్చిన చిన్మయి శ్రేయలకు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

# తప్పిపోయిన వ్యక్తి ఆచూకీ తెలపండి.



CCC అర్జీ యొక్క రశీదు పత్రము.
జిల్లా పోలీసు అధికారి వారి కార్యాలయము, నంద్యాల.
CCC అర్జీ నమోదు సంఖ్య:: C.No. 186 /CCC/SP-Off/26, Dt: 11 .03 .2026.
అర్జీ దారుని పేరు :: A. Ravanamma w/o A. Lakshmi Narasaiah
చిరునామా :: Gangavaram (V), Sirivella M
ఫిర్యాదు దారుని మొబైల్ నం:: 9182737844
అర్జీ ని ... వారి చిరునామా:: CI Sirivella 9121101169
కార్యాలయము కు సంప్రదించవలసిన నంబరు:: 9154987020





**శిరివెళ్ళ(డ్రీమ్ టైమ్స్)**
మండల పరిధిలోని గంగవరం గ్రామానికి చెందిన ఆనకాల లక్ష్మీనరసయ్య వయసు 34 అను వ్యక్తి సుమారు 70 రోజుల క్రితం తప్పిపోయాడని ఆచూకీ తెలిపి న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించారు. డిసెంబర్ నెల 31వ తేదీ 2025 న బయటికి వెళ్లిన లక్ష్మీ నరసయ్య తిరిగి రాలేదని తెలియజేశారు లక్ష్మీ నరసయ్య ఆచూకీ కోసం మార్చి 11న జిల్లా ఎస్పీ కార్యాలయంలో జరిగె ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీ ఇచ్చినట్లు భార్య రమణమ్మ, తల్లిదండ్రులు పాములేటి నాగలింగమ్మ పేర్కొన్నారు. సుమారు 70 రోజులుగా ఆచూకీ తెలియకపోవడంతో తీవ్ర ఆందోళన చెందుతున్నట్లు పలు అనుమానాలు రేకెత్తుతున్నట్లు వారు ఆవేదన వ్యక్తం చేశారు.

# పేద విద్యార్థులకు అండగా నిలవాలి

## -మంత్రి ఎన్ఎండి ఫరూక్



**నంద్యాల ప్రతినిధి, మార్చి 15 (డ్రీమ్ టైమ్స్):**
వరల్డ్ విజన్ ఇండియా సంస్థ 2019లో స్థాపించబడిందని, పేద ప్రజల ఆరోగ్యం, విద్య తోపాటు బాలల భద్రత కోసం విశేష కృషి చేస్తుందని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి పేర్కొన్నారు. ఇలాగే మరిన్ని స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి పేద విద్యార్థులకు అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం 'వరల్డ్ విజన్ ఇండియా' స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేశారు. కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మంత్రి ఎన్ఎండి ఫరూక్ చేతుల మీదుగా సంస్థ గుర్తించిన విద్యార్థులకు ప్లేట్లు అందజేశారు. మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ఇప్పటివరకు ఈ సంస్థ ద్వారా 15 గ్రామాలలో మొత్తం 2040 మంది పేద విద్యార్థులకు ప్లేట్లను పంపిణీ చేయడం మంచి శుభ పరిణామం అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో పాటు ఇలాంటి స్వచ్ఛంద సంస్థలు మరిన్ని ముందుకు వచ్చి పేద ప్రజలకు, విద్యార్థులకు అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వరల్డ్ విజన్ ఇండియా ఆఫీసర్ తిరుపతిరావు, ప్రోగ్రాం కోఆర్డినేటర్లు జెస్సి, రవికుమార్ లతో పాటు టిడిపి నాయకులు, అయ్యలూరు మాజీ సర్పంచ్ త్రిలింగేశ్వర్ రెడ్డి, మునగాల విశ్వనాథరెడ్డి, కామిని మల్లికార్జున, చంద్రశేఖర్ రెడ్డి, సంస్థ ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అయ్యప్ప గుడి ప్రారంభోత్సవానికి విచ్చేసిన బోడె రామచంద్రయ్య యాదవ్

**చిట్వేల్ మార్చి 15 డ్రీమ్ టైమ్స్:**
బీసీవై పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ తొలిసారిగా రైల్వే కోడూరు నియోజకవర్గాన్ని సందర్శించగా ప్రజలు, బీసీ సంఘాల నాయకులు ఘన స్వాగతం పలికారు. రైల్వే కోడూరు నుంచి చిట్వేల్ మీదుగా నాగవరం, సీఎం రాచపల్లి, సిద్ధారెడ్డిపల్లి, నేతువారిపల్లి, వెంకటరాజుపల్లి గ్రామాల వరకు ఆయన పర్యటన కొనసాగింది. గ్రామాల్లో ప్రజలు పెద్దఎత్తున చేరుకుని పూలమాలలు వేసి నినాదాలతో స్వాగతం పలికారు. చిట్వేల్ అంబేద్కర్ సర్కిల్, రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద స్వాగతం అనంతరం వడ్డెర ఓబన్న సర్కిల్‌లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కొత్తగా నిర్మించిన శ్రీ జ్ఞాన తిప్ప అయ్యప్ప స్వామి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు



నిర్వహించారు. ఈ సందర్భంగా చిట్వేల్ మండల బీసీ నాయకుడు సలకంచు రామకృష్ణ యాదవ్ మాట్లాడుతూ బీసీ హక్కుల కోసం రామచంద్ర యాదవ్ నిరంతరం పోరాడుతున్నారని తెలిపారు. బీసీ వర్గాలకు న్యాయం జరిగేలా బీసీవై పార్టీని చట్టసభలకు పంపించాలని రామచంద్ర యాదవ్ ప్రజలను కోరారు. మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని పర్యటనకు ఉత్సాహం తీసుకొచ్చారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త తాలూరు సుబ్రహ్మణ్యం, వంకర రమణయ్య, హరిబాబు, నారాయణస్వామి, నాగార్జున యాదవ్, కాకర్ల మధు, సూర్య, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు చాముండేశ్వరి, హిమబిందు, స్టేట్ కన్వీనర్ కుమ్మరి గిరిబాబు, పుంగనూరు చంద్రమౌళి, నర్సీపట్నం విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ మేవా ఆధ్వర్యంలో పేదలకు రంజాన్ తోఫా పంపిణీ

**ఆత్మకూర్, మార్చి 15 (డ్రీమ్ టైమ్స్):**
పవిత్ర రంజాన్ మాసం దానం, సహకారం, మానవత్వానికి ప్రతీకగా నిలుస్తుందని, రంజాన్ పండుగ ఆనందాన్ని ప్రతి కుటుంబానికి అందించాలని రంజాన్ తుఫాను పంపిణీ చేసినట్లు ఆల్ మేవా డివిజన్ అధ్యక్షులు సయ్యద్ అబ్దుల్ ఆలం భాష అన్నారు. ఆదివారం ఆల్ మేవా ఆధ్వర్యంలో 221 రంజాన్ తోఫా కిట్లను 221 మంది పేదలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆల్ మేవా అధ్యక్షులు మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసం దానధర్మాలకు సహాయ సహకారాలకు మానవత్వానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. రంజాన్ పండుగను జరుపుకోలేని స్థితిలో ఉన్న పేద కుటుంబాలకు సహాయం అందించి రంజాన్





సంతోషాన్ని అందించాలనే సంకల్పంతో ఆల్మేవ కమిటీ సభ్యులు కిట్ల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు సంతోషంగా రంజాన్ పండుగను జరుపుకునేందుకు 221 రంజాన్ తోఫా కిట్లను అందించడం జరిగిందన్నారు. ఆల్ మేవా సభ్యులు మిత్రులు దాతల నుంచి విరాళాలు సేకరించి పేదల కుటుంబాల వద్దకు వెళ్లి కిట్లను అందించడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో ఆల్ మేవ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు తమ వంతు సేవా కార్యక్రమాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ మేవా గౌరవ అధ్యక్షులు సయ్యద్ ఉమర్, ఫైనాన్స్ సెక్రటరీ పటాన్ నూర్ మహమ్మద్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ షేక్ సాజిద్, ఉపాధ్యక్షులు షఫీ ఉల్లా, అబ్దుల్ సలాం, దర్గా ఫయాజ్, హుస్సేన్ సాహెబ్, మహబూబ్ బాషా, అబ్దుల్ వహీద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్టాండ్లో చలివేంద్రం ప్రారంభం



**ఆళ్లగడ్డ మార్చి 15 (డ్రీమ్ టైమ్స్):**
ఆళ్లగడ్డలో ఆర్టీసీ బస్టాండ్లో ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆదివారం డిపో మేనేజర్ సుబ్రమణ్యం ప్రారంభించారు. డా.వెంకటసుబ్బారెడ్డి హాస్పిటల్ సౌజన్యంతో మూడేళ్లుగా వేసవికాలంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రయాణికులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాసులు, అజయ్ సుభాన్, కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**ఆత్మకూర్,మార్చి 15 (డ్రీమ్ టైమ్స్):**
జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఉమ్మడి జిల్లాల ప్రచార కోఆర్డినేటర్ శ్రీరాములు జనసైనికులు, వీర మహిళల తో కలిసి ఘనంగా నిర్వహించారు. శనివారం జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని గౌడ్ సెంటర్లో జనసైనికులు, వీర మహిళలతో కలిసి శ్రీరాములు పార్టీ జెండాను ఎగరవేసి కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాల జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ శ్రీరాములు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమ అభివృద్ధి ధ్యేయంగా పార్టీని స్థాపించి సుపరిపాలన అందించాలని సంకల్పంతోనే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



జనసేన పార్టీని స్థాపించడం జరిగిందన్నారు. పార్టీని స్థాపించిన అనతి కాలంలోనే ప్రజలు ఉప ముఖ్యమంత్రిగా గెలిపించడం సంతోషకరమని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా సంక్షేమ అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. రానున్న రోజుల్లో పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రిగా చూడడమే తమ ధ్యేయమని ఆ దిశగా జనసైనికులు, వీర మహిళలు పనిచేస్తున్నారని అన్నారు. జన సైనికుల, వీర మహిళల కుటుంబాలకు అండగా నిలిచేందుకే సభ్యత్వ నమోదుకు పవన్ కళ్యాణ్ శ్రీకారం చుట్టారని అన్నారు. నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరికి, వారి కుటుంబాలకు పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. జన సైనికులు, వీర మహిళలతో కలిసి పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వీర మహిళలు సుకన్య, ప్రవళిక ఆత్మకూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ వీరభద్రుడు, హరీష్, అరుణ్, రాజేష్, ప్రవీణ్, రామారావు, ఖాజా, శ్యామ్, అంజి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలానికి పోటెత్తిన భక్తజనం...!!

-ఘాట్ రోడ్డులో భారీగా ట్రాఫిక్ జామ్...!!!




**శ్రీశైలం మార్చి 15 (డ్రీమ్ టైమ్స్):**
:శ్రీశైలమహాక్షేత్రంలో సోమవారం నుంచి ప్రారంభం కానున్న ఉగాది మహోత్సవాలలో భాగంగా తెలుగురాష్టలనుండియే గాక కర్ణాటక, మహారాష్ట్ర నుండి భక్తులు పోటెత్తారు వాహనాల ద్వారా శ్రీశైలం బాట పట్టారు ఇందులో భాగంగా ఇటు మార్కాపురం జిల్లా దోర్నాల నుండి, అటు తెలంగాణ రాష్ట్రం మున్ననూరు నుండి శ్రీశైలం వచ్చే వందలాది వాహనాల ద్వారా శ్రీశైలం ఘాట్ రోడ్డులో పూర్తిగా ట్రాఫిక్ స్తంభించడంతో ప్రయాణికులు,వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.శ్రీశైలం ముఖద్వారం నుండి శ్రీశైలంటోల్ గేట్ వరకు వాహనాలు నిలిచిపోయాయి. శ్రీ భ్రమరంభమల్లికార్జున స్వామివార్ల దర్శనానికి భక్తుల తాకిడి అధికమవ్వడంతో ట్రాఫిక్ సమస్యఏర్పడినట్లుఅధికారులు తెలిపారు.

## పట్టణాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తాం



**బనగానపల్లె, మార్చి 15 (డ్రీమ్ టైమ్స్):**
బనగానపల్లె పట్టణాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని రాష్ట్ర రోడ్లు భవనాలు పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు ఆదివారం పట్టణంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి విస్తృతంగా పర్యటించారు. పట్టణంలోని జుర్రేరు వాగు సైడ్ వాల్ అభివృద్ధి పనులు, జుర్రేరు వాగుపై నిర్మిస్తున్న వాకింగ్ ట్రాక్ నిర్మాణ పనులను మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. కూరగాయల మార్కెట్ లో చేపలు, మాంసం షాపుల కోసం నూతనంగా నిర్మిస్తున్న అభివృద్ధి పనులను మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పరిశీలించారు. పట్టణంలో ముస్లిం మైనార్టీ సోదరుల కోసం నూతనంగా నిర్మిస్తున్న షాది ఖానా నిర్మాణ పనులను పరిశీలించారు. ఇప్పటికే 90% పైగా షాది ఖానా నిర్మాణ పనులు పూర్తి అయ్యాయని,మిగిలిన పనులు పూర్తి చేసి ఏప్రిల్ నెలాఖరు నాటికి ముస్లిం సోదరులకు అందుబాటులోకి తీసుకువస్తామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిఇ నాగ శ్రీనివాసులు ,వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆటో-కారు ఢీకొని ఇద్దరికి గాయాలు



**ఆళ్లగడ్డ మార్చి 15 (డ్రీమ్ టైమ్స్):**
ఆళ్లగడ్డ మండలంలోని చింతకొమ్మదిన్నె దగ్గర ఆటో-కారు ఢీకొని ఇద్దరికి గాయాలయ్యాయి. ఆదివారం ఉదయం కడప నుంచి ఆళ్లగడ్డ వైపు వస్తున్న కారు ఆళ్లగడ్డ మండలం చింతకొమ్మదిన్నె వద్ద ఆటోను క్రాస్ చేసే క్రమంలో ఢీ కొంది. ఈ ప్రమాదంలో ఆటోలో ఇద్దరు ఉండగా ఒకరికి తీవ్ర, మరొకరికి స్వల్ప గాయాలయ్యాయి. వీరిని స్థానికుల సహాయంతో ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

## పడకండ్లలో టీడీపీ నాయకుడి మృతి



**ఆళ్లగడ్డ మార్చి 15 (డ్రీమ్ టైమ్స్):**
ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలోని పడకండ్ల గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు ఉమ్మడి భాస్కర్ రెడ్డి రోడ్ యాక్సిడెంట్లో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఆళ్లగడ్డ టీడీపీ యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి పడకండ్లకు చేరుకొని భాస్కర్ రెడ్డి మృతదేహంపై పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో భూమా కుటుంబం, టీడీపీ ప్రభుత్వం ఎల్లవేళలా మీకు అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.

## గురువులా? లేక గులాములా?

**ఎస్.కే. రజాక్ వలి ప్రశ్న**



**కర్నూలు, మార్చి 15 (డ్రీమ్ టైమ్స్):**
ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు ఉపాధ్యాయులను చదువు చెప్పడానికి నియమించుకుని, వారితో వెట్టిచాకిరి చేయిస్తున్నారని ఎస్.కే. రజాక్ వలి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ఆయన పత్రికా ప్రకటన ద్వారా కోరారు. కార్పొరేట్ విద్యా సంస్థలు ఉపాధ్యాయులకు ప్రకటన పత్రాలు ఇచ్చి వీధి వీధి తిరిగిస్తూ ప్రవేశాలు తీసుకురమ్మని ఒత్తిడి చేయడం చాలా దురదృష్టకరమని అన్నారు. ఉపాధ్యాయులను గురువులుగా కాకుండా కేవలం ఉద్యోగుల్లా చూడడం చాలా బాధాకరమని తెలిపారు. భావితరాల భవిష్యత్తును తీర్చిదిద్దే ఉపాధ్యాయులకు తగిన గౌరవం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మా డిమాండ్లు ఉపాధ్యాయులకు పన్నెండు నెలల జీతం ఇవ్వాలి. గురువులను కేవలం బోధనకే ఉపయోగించాలి, ఇతర పనులు చేయించకూడదు. ప్రవేశాలు తీసుకురాకపోతే ఉద్యోగం నుండి తొలగిస్తామని చెప్పడం సరైంది కాదు. మహిళా ఉపాధ్యాయులకు రక్షణ కల్పించే విధంగా విద్యా సంస్థలకు స్పష్టమైన సూచనలు ఇవ్వాలి. ఉపాధ్యాయులతో రోజుకు ఎనిమిది గంటల పని మాత్రమే చేయించాలి. దీనికి సంబంధించి ప్రభుత్వం వెంటనే ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయాలి.

## హోటల్ పై విజిలెన్స్ దాడులు మూసివేసిన హోటళ్ళు

-ఐదు సిలిండర్లు సీజ్




**బనగానపల్లె, మార్చి 15 (డ్రీమ్ టైమ్స్):**
బనగానపల్లెలో హోటళ్లపై విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు ఆదివారం పట్టణంలోని ఆర్ఆర్ హోటల్, మలబార్ హోటల్ తో పాటు మరో మూడు హోటళ్లపై విజిలెన్స్ అధికారి వెంకటరమణ ఆధ్వర్యంలో అధికారులు దాడులు నిర్వహించారు. ఐదు డొమెస్టిక్ సిలిండర్లను విజిలెన్స్ అధికారులు సీజ్ చేశారు. విజిలెన్స్ అధికారులు హోటళ్లలో తనిఖీలు నిర్వహించిన వెంటనే మిగతా హోటల్లో మూసివేసారు. గ్యాస్ సిలిండర్ల కొరత పేరు చెప్పి హోటల్ యజమానులు ప్రతి టిఫన్ పై ఐదు రూపాయలు పెంచారు. దోశ, పూరి ,వడ పై 10 రూపాయలు పెంచారు. ప్రతి హోటల్లో వాణిజ్య సిలిండర్ల బదులు డొమెస్టిక్ సిలిండర్ లు వాడుతుండడంతో విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించిన వెంటనే హోటల్ అన్నింటిని మూసివేశారు

## కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఆదుకోవాలి

-ప్యాపిలి మండల టిడిపి మాజీ అధ్యక్షులు:
-గండికోట రామసుబ్బయ్య



**ప్యాపిలి మార్చి 15 (డ్రీమ్ టైమ్స్):**
అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం లో భాగంగా రైతుల ఖాతాలో డబ్బులు వేసిన ఎన్డీఏ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ధన్యవాదాలు తెలుపుతున్నామని ప్యాపిలి మండల టిడిపి మాజీ అధ్యక్షులు గండికోట రామసుబ్బయ్య అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం గల్ఫ్ దేశాలలో యుద్ధం పేరు చెప్పి ఇక్కడ వ్యాపారస్తులు, దళారులు రైతులకు కావలసిన వస్తువులు కొనడానికి వెళితే ప్రతిదీ విపరీతంగా రేట్లు పెంచి అమ్ముతా ఉన్నారు అదే సందర్భంలో రైతు పండించిన పంట అమ్మటానికి వెళితే అదే యుద్ధం పేరు చెప్పి ఎక్స్పోర్ట్ ఆగిపోయింది అని చెప్పి రూపాయి వస్తువు పావులకి కూడా తీసుకోని పరిస్థితి ఉన్నదని,రైతుకు కావలసినది కొనడానికి వెళ్ళితేనేమో రెట్టింపు ధరలు చెప్తా ఉన్నారని రైతు పండించిన పంటను అమ్మటానికి వెళ్తేనేమో రూపాయలు పావులకి కూడా తీసుకోని పరిస్థితని కావున దయచేసి కూటమి ప్రభుత్వం రైతులు పడుతున్న ఇబ్బందుల పై ప్రత్యేక దృష్టి సారించి రైతులను ఆదుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నామని పేర్కొన్నారు.

## ఘనంగా మాన్యశ్రీ కాన్సిరాం గారి జయంతి వేడుకలు

**చౌటుప్పల్ మార్చి 15 (డ్రీమ్ టైమ్స్):**
బహుజన రాజ్య స్థాపన కొరకు తన జీవితాన్ని త్యాగం చేసిన స్వర్గీయ మాన్యశ్రీ కాన్షీరాం గారి 92వ జయంతి సందర్భంగా, చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో, బహుజన నాయకులు ఏర్పుల సాయి కుమార్, న్యాయ విద్యార్థి ఉప్పల పెల్లి బాలు, జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూటికి ఎనభై శాతం ఉన్నటువంటి బహుజనులు




ఏకమైతే బహుజన రాజ్యం వస్తుందని, మనువాదుల మెడలు వంచడానికి, నీలి జెండా బట్టి, ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో, నాలుగు సార్లు మహిళను, ముఖ్యమంత్రి చేసిన ఘనత, మహనీయుడు కాన్షిరం గారని వారన్నారు. రానున్నది బహుజన రాజ్యంలో, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలు, అంతా ఏకమై బహుజన రాజ్యంలో భాగస్వాములు కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

## కార్ల ధరలకు రెక్కలు!

### రెండు శాతం వరకు పెంచిన లగ్జరీ కార్ల సంస్థలు
### అదే బాటలో మరిన్ని ఆటోమొబైల్ కంపెనీలు




**న్యూఢిల్లీ, మార్చి 15**

కార్ల ధరలకు మళ్లీ రెక్కలురాబోతున్నాయి. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా దేశీయ కరెన్సీ విలువ పాతాళంలోకి పడిపోయింది. దీంతో దేశీయ, అంతర్జాతీయ ఆటోమొబైల్ దిగ్గజ సంస్థలు తమ వాహన ధరలను పెంచడానికి మరోసారి సిద్ధమవుతున్నాయి. డాలర్, యూరోతో పోలిస్తే రూపాయి విలువ భారీగా పతనం చెందడంతోపాటు ఉత్పత్తి వ్యయం అధికం కావడం వల్లనే వాహన ధరలు పెంచాల్సి వస్తున్నదని ఆటోమొబైల్ ఇండస్ట్రీ వర్గాలు వెల్లడించాయి. వీటికి తోడు దేశవ్యాప్తంగా వంటగ్యాస్ కొరత కూడా తీవ్ర ఇబ్బందుల్లోకి నెడుతున్నదని, ఈ ఇబ్బందికర పరిస్థితులు ఆటోమొబైల్ రంగంపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని పేర్కొన్నారు. సామాన్యుడికి ఊరట కల్పించాలనే ఉద్దేశంతో గతంలో కేంద్ర ప్రభుత్వం తక్కువ సీసీ సామర్థ్యం కలిగిన కార్లపై జీఎస్టీని తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయంతో వాహన సంస్థలు ధరలను భారీగా తగ్గించాయి.

## కారు కొనాలనుకుంటున్నారా?
## అయితే ఈ గుడ్‌న్యూస్ మీకే! రూ.50000 తగ్గింపు

దక్షిణ కొరియా ఆటోమొబైల్ కంపెనీ కియా భారత మార్కెట్లో మార్చి 2026 వరకు తన పలు కార్లపై ఆకర్షణీయమైన డిస్కౌంట్లను ప్రకటించింది. ఆర్థిక సంవత్సరం ముగిసే ముందు కారు కొనాలనుకునే వినియోగదారులను ఆకర్షించడానికి కంపెనీ ఈ ఆఫర్లను అందిస్తోంది. కొన్ని మోడళ్లపై మొత్తం ప్రయోజనం రూ.50,000 వరకు ఉండే అవకాశం ఉంది. కియా సోనెట్ కాంపాక్ట్ ఎస్‌యూవీపై మొత్తం రూ.30,000 వరకు డిస్కౌంట్ లభిస్తోంది. ఇందులో రూ.10,000 క్యాష్ తగ్గింపు, రూ.10,000 ఎక్స్చేంజ్ బోనస్, రూ.10,000 కార్పొరేట్ బెనిఫిట్స్ ఉన్నాయి. ఈ మోడల్ భారత మార్కెట్లో టాటా నెక్సాన్, హ్యుందాయ్ వెన్యూ, మారుతి సుజుకి బ్రెజ్జా వంటి ఎస్‌యూవీలతో పోటీ పడుతోంది. మిడ్ సైజ్ ఎస్‌యూవీ అయిన కియా సెల్టోస్ కొనుగోలు చేసే వారికి రూ.20,000 ఎక్స్చేంజ్ బోనస్‌తో పాటు ఎక్స్‌టెండెడ్ వారంటీ ప్యాకేజ్ అందుబాటులో ఉంది. ఈ వాహనం హ్యుందాయ్ క్రెటా, హోండా ఎలివేట్, స్కోడా కుషాక్ వంటి కార్లతో మార్కెట్లో పోటీపడుతోంది.




కొత్త ఎస్‌యూవీ అయిన కియా సైరోస్ పై మొత్తం రూ.40,000 వరకు ప్రయోజనాలు లభిస్తున్నాయి. ఇందులో రూ.10,000 క్యాష్ తగ్గింపు, రూ.20,000 ఎక్స్చేంజ్ బోనస్, రూ.10,000 కార్పొరేట్ ఆఫర్ ఉన్నాయి. అలాగే కియా కారెన్స్ క్లావిస్ పై కూడా ఇలాంటి ప్రయోజనాలు అందుబాటులో ఉన్నాయి. మరోవైపు ఎలక్ట్రిక్ వేరియంట్ అయిన కియా కారెన్స్ క్లావిస్ ఈవీ పై రూ.20,000 వరకు క్యాష్ తగ్గింపు, రూ.20,000 ఎక్స్చేంజ్ బోనస్, రూ.10,000 కార్పొరేట్ ఆఫర్ లభిస్తాయి. దీంతో మొత్తం ప్రయోజనం రూ.50,000 లేదా అంతకంటే ఎక్కువకు చేరుతుంది. ఇప్పటికే కియా కార్లు కలిగిన వినియోగదారులకు కంపెనీ ప్రత్యేక లాయల్టీ బోనస్ పథకాన్ని కూడా అందిస్తోంది. ఈ పథకం ఎంపిక చేసిన మోడళ్లకు వర్తిస్తుంది, కొనుగోలుదారులు పొందే మొత్తం డిస్కౌంట్‌ను మరింత పెంచుతుంది. ఆటో ఇండస్ట్రీలో మార్చి నెలలో భారీ డిస్కౌంట్లు కనిపిస్తాయి. ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు కంపెనీలు తమ ఇన్వెంటరీని క్లియర్ చేయడానికి ప్రయత్నిస్తాయి. దీంతో ఎస్‌యూవీ మరియు ఎమ్‌పీవీ కొనుగోలు చేయాలనుకునే వారికి క్యాష్ తగ్గింపులు, ఎక్స్చేంజ్ బోనస్‌లు, కార్పొరేట్ బెనిఫిట్స్ వంటి ఆకర్షణీయమైన డీల్స్ లభిస్తాయి.

## ఓలా స్కూటర్లపై భారీ రాయితీ

### ఎస్1, రోడ్‌స్టర్ మోటర్‌సైకిల్‌పై రూ.20 వేల వరకు

**నూఢిల్లీ,**

ప్రముఖ ఎలక్ట్రిక్ వాహన సంస్థ ఓలా..కొనుగోలుదారులకు శుభవార్తను అందించింది. దేశవ్యాప్తంగా ప్రచార కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సంస్థ.. దీంట్లోభాగంగా పలు వాహనాలపై భారీగా రాయితీ ఇస్తున్నట్టు ప్రకటించింది. నిర్వహణ ఖర్చులు పెరగడంతోపాటు పెట్రోల్ లభించక ఇబ్బందులు




ఎదుర్కొంటున్న ప్రస్తుత తరుణంలో ఈవీల వాడకాన్ని పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. దీంట్లోభాగంగా నూతన ఓలా ఎస్1 స్కూటర్ మాడల్ లేదా రోడ్‌స్టర్ మోటర్‌సైకిల్‌ను కొనుగోలు చేసిన వారికి రూ.20 వేల వరకు ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తున్నట్టు ప్రకటించింది. స్వల్పకాలం మాత్రమే అందుబాటులో ఉండనున్న ఈ ఆఫర్ సోమవారం ముగియనున్నది. ఈ ఆఫర్లలో భాగంగా రూ.10 వేల నగదు డిస్కౌంట్‌తోపాటు రూ.15 వేలు విలువైన ఎనిమిదేండ్ల బ్యాటరీ వ్యారంటీ ఉచితంగా అందిస్తున్నది

# స్పోర్ట్స్

## మాది ఐస్, ఫైర్ జోడీ కాదు..
## ఇద్దరం అగ్నికి అగ్ని తోడైనట్టే ఆడుతాం..!

పొట్టి ప్రపంచకప్‌లో భారత జట్టు అభిషేక్ శర్మ పై భారీ అంచనాలు పెట్టుకుంది. కానీ, అనూహ్యంగా సంజూ శాంసన్ (ఘఅయబ ఘఎంశీఅ) శివాలెత్తిపోయాడు. తొలి బంతి నుంచే విరుచుకుపడే అభిషేక్‌ను కట్టడి చేయడంలో విజయవంతమైన ప్రత్యర్థి బౌలర్లు.. శాంసన్ ముప్పును ఊహించలేదు. ఫలితంగా.. మెగా టోర్నీలో ఈ పవర్ హిట్టర్ మ్యాచ్ విజేతగా అవరించాడు. అభిషేక్‌తో ఇన్నింగ్స్ ఆరంభించడంపై సంజూ మాట్లాడుతూ తమది ఐస్, ఫైర్ జోడీ కాదని.. తామిద్దరం అగ్నికి అగ్ని తోడైనట్టే ఆడుతామనిపేర్కొన్నాడు.టీ20 వరల్డ్‌కప్‌లో ఓపెనర్‌గా, మ్యాచ్ విన్నర్‌గా అదరగొట్టాడు సంజూ శాంసన్. లీగ్ దశలో ఒకటే మ్యాచ్ ఆడిన సంజూ.. సూపర్ 8లో ఎంట్రీ ఇచ్చి.. హ్యాట్రిక్ అర్ధ శతకాలతో భారత విజయాల్లో భాగమయ్యాడు. టీమిండియా మూడోసారి పొట్టికప్‌ను గెలవడంలో కీలకమైన ఈ కేరళ బ్యాటర్ తన ఓపెనింగ్ జో డీ అభిషేక్ శర్మ గురించి ఆసక్తికర విషయాలు వెల్లడించాడు. మాది ఐస్, ఫైర్ జోడీ కాదు. మేమిద్దరం ఫైర్ ఉన్న



ఆటగాళ్లమే. కొన్నిసార్లు అభిషేక్ ఫైర్ అయితే.. నేను కొన్నిసార్లు ఫైరవుతా. మా ఇద్దరిది ఫైర్ జోడీ. 2024 నుంచి మేము ఇలానే ఆడుతున్నాం. మా ఇద్దరి మధ్య కేరళమ్ -- పంజాబీ స్నేహం ఉంది. కాబట్టి మా ఇద్దరి మధ్య సంభాషణ సహజంగానే ఉంటుంది. మేము ఏ విషయాన్ని పెద్దదిగా చేయం. 'బాల్ ఎలా వస్తుంది?' అని అభిషేక్ నన్ను అడుగుతాడు. నేను 'బంతి మామూలుగానే వస్తోంది. సిక్సర్ బాదు' అని చెబుతాను. ఇలా.. అతడితో ఓపెనింగ్ చాలా సౌకర్యంగా అనిపిస్తుంది. అభిషేక్ చాలా ధైర్యవంతుడు. అన్ని రకాల షాట్లు ఆడగల సమర్థుడు. అతడి స్వభావం అంటే నాకు ఇష్టం. మైదానంలోపలా అతడితో భాగస్వామ్యాన్ని, మైదానం బయటా అతడితో స్నేహాన్ని నేను చాలా ఇష్టం పడుతా' అని శాంసన్ వెల్లడించాడు.


**ఫైనల్లో 89**

సొంతగడ్డపై జరిగిన టీ20 ప్రపంచకప్‌లో ఓపెనర్‌గా అభిషేక్ శర్మ విఫలమైనా సంజూ శాంసన్ మెరిశాడు. క్వార్టర్ ఫైనల్ లాంటి సూపర్ 8 చివరి మ్యాచ్‌లో వెస్టిండీస్‌పై 97 నాటౌట్‌లో జట్టును గెలిపించాడు. ఆపై సెమీఫైనల్లోనూ అభిషేక్ త్వరగా ఔటైనా.. ఇంగ్లండ్ బౌలర్లను కాచుకున్న సంజూ 89 పరుగులతో రెచ్చిపోయాడు. ఫైనల్లోనూ ఈ కేరళ స్టార్ దంచేశాడు.న్యూజిలాండ్ బౌలర్లను బాదేస్తూ అభిషేక్(52)తో కలిసి తొలి వికెట్‌కు 98 రన్స్ జోడించిన సంజూ హాఫ్ సెంచరీ( 89 పరుగులు)తో జట్టుకు భారీ స్కోరందించాడు. ఇషాన్ కిషన్(54), ఆఖర్లో శివం దూబే(26 నాటౌట్) ధనాధన్ ఆటతో కివీస్‌కు భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది టీమిండియా. అనంతరం.. బుమ్రా(4-15), అక్షర్ పటేల్(3-27) విజృంభణతో బ్లాక్ క్యాప్స్ 159కే కుప్పకూలింది. 96 పరుగుల తేడాతో జయకేతనం ఎగురవేసిన భారత జట్టు పొట్టిప్రపంచకప్‌ను నిలబెట్టుకుంది.

## న్యూజిలాండ్‌పై దక్షిణాఫ్రికా సూపర్ విక్టరీ


**స్పోర్ట్స్ డెస్క్:**

న్యూజిలాండ్ పర్యటనను దక్షిణాఫ్రికా గెలుపుతో ఆరంభించింది. మౌంట్ మంగునూయ్ వేదికగా జరిగిన తొలి టీ20లో కివీస్‌పై 7 వికెట్ల తేడాతో సౌతాఫ్రికా విజయం సాధించింది. దీంతో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో ప్రోటీస్ జట్టు 1-0 ఆధిక్యంలోకి వెళ్లింది. ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. టాస్ గెలిచిన న్యూజిలాండ్ బ్యాటింగ్ చేసింది. సఫారీ బౌలర్ల ధాటికి 14.3 ఓవర్లలో కేవలం 91 పరుగులకే కివీస్ జట్టు కుప్పకూలింది.న్యూజిలాండ్ బ్యాటర్లలో నీషమ్(26) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. మిగితా బ్యాటర్లంతా దారుణంగా విఫలమయ్యారు. సౌతాఫ్రికా బౌలర్ల




ధాటికి కివీస్ బ్యాటర్లు విలవిల్లాడారు. ప్రోటీస్ బౌలర్లలో న్కోబాని మోకోనా మూడు వికెట్లు సాధించాడు. కోయిట్జీ, బార్ట్‌మన్, కేశవ్ మహరాజ్ తలా రెండు వికెట్లు సాధించారు. అనంతరం 92 పరుగుల లక్ష్య చేధనలో దక్షిణాఫ్రికా కూడా తీవ్రంగా శ్రమించింది. న్యూజిలాండ్ కెప్టెన్ మిచెల్ శాంట్నర్ కట్టుదిట్టంగా బౌలింగ్ చేస్తూ సఫారీలకు చుక్కలు చూపించాడు.అయితే ఓపెనర్ కానర్ ఎస్టర్‌హైజెన్(45) అజేయంగా రాణించాడు. ఫలితంగా సౌతాఫ్రికా16.4 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేధించింది. ఈ మ్యాచ్‌లో మార్‌క్రమ్, డికాక్, రబాడ, ఎంగిడి వంటి సీనియర్లు లేనప్పటికీ.. కేశవ్ మహరాజ్ సారథ్యంలో ప్రోటీస్ యువ జట్టు అద్భుతంగా రాణించింది. ఇరు జట్ల మధ్య రెండో టీ20 హామిల్టన్ వేదికగా మార్చి 17న జరగనుంది.

## ఐసీసీ కంటే ఏ దేశం పెద్దది కాదు..
## బంగ్లాదేశ్, పాకిస్థాన్‌కు జై షా కౌంటర్..!




పొట్టి ప్రపంచకప్ ఆరంభానికి ముందు నెలకొన్న నాటకీయ పరిణామాలపై ఎట్టకేలకు అంతర్జాతీయ క్రికెట్ మండలి అధ్యక్షుడు జై షా నోరు మెదిపాడు. మెగా టోర్నీకి కొన్ని రోజుల ముందు ఏర్పడిన అనిశ్చితి వాతావరణంపై స్పందించిన షా.. ఐసీసీ కంటే ఏ దేశం పెద్దది కాదని పేర్కొన్నాడు. తాజాగా బీసీసీఐ వార్షిక అవార్డుల కార్యక్రమంలో పాల్గొన్న ఆయన బంగ్లాదేశ్, పాకిస్థాన్ క్రికెట్ బోర్డులకు పరోక్షంగా కౌంటర్ ఇచ్చాడు.పదో సీజన్ టీ20 వరల్డ్ కప్ ప్రారంభానికి ముందు.. భారత్‌లో ఆడబోమని బంగ్లాదేశ్, టీమిండియాతో మ్యాచ్‌ను బాయ్‌కాట్ చేస్తామని పాకిస్థాన్ బోర్డు బెట్టు చేసిన విషయం తెలిసిందే. ఇరుదేశాల బెదిరింపులకు ఏమాత్రం లొంగని ఐసీసీ చైర్మన్ జై షా.. తెలివిగా అనిశ్చితికి తెరదించాడు. అభిమానుల్లో ఉత్కంఠ రేపిన ఈ వ్యవహారంపై బీసీసీఐ వార్షిక అవార్డుల కార్యక్రమంలో షా మాట్లాడాడు. 'ఈ పొట్టి ప్వరంచకప్ చాలా ముఖ్యమైనది. ఎందుకంటే టోర్నీ ఆరంభానికి ముందు చాలా గందరగోళం నడించింది.వరల్డ్‌కప్‌లో కొన్నిజట్లు పాల్గొంటాయా? లేదా? ప్రపంచకప్ సాఫీగా జరుగుతుందా? వంటి ప్రశ్నలు ఉత్పన్నమయ్యాయి. కానీ, ఐసీసీ చైర్మన్‌గా నేను కటే చెబుతాను. ఏ దేశం కూడా ఐసీసీ కంటే పెద్దది కాదు. అలాఅనీ ఒక జట్టుతోనే ఐసీసీ పరిపూర్ణం కాదు. అన్ని జట్లు కలిస్తేనే ఐసీసీ' అని జై షా పేర్కొన్నాడు. ప్రపంచకప్‌లో చిన్నజట్ల సంచలన ప్రదర్శనలు, మెగా టోర్నీలో రికార్డు వీక్షణలపై కూడా ఐసీసీ చైర్మన్ స్పందించాడు. 'ఈ ప్రపంచకప్ గత వీక్షణల రికార్డులను బ్రేక్ చేసింది. ఏకంగా.. 70.2 లక్షల మందికి పైగా లైవ్‌లో చూశారు. చిన్న జట్టైన యూఎస్ఏ తొలి మ్యాచ్‌లోనే భారత్‌కు గట్టి పోటీనిచ్చింది. పాకిస్థాన్‌ను నెదర్లాండ్స్ వణికించింది. జింబాబ్వే సంచలన ఆటతో పెద్ద జట్లైన శ్రీలంక, ఆస్ట్రేలియాను ఓడించింది.నేపాల్ అసమాన పోరాటంతో ఇంగ్లండ్‌ను ఓడించినంత పని చేసింది. పూర్తి స్థాయి జట్లపై గొప్ప ప్రదర్శన కనబరిచిన అసోసియేటెడ్ జట్లకు అభినందనలు తెలియజేస్తున్నా' అని పేర్కొన్న షా.. భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, కోచ్ గౌతం గంభీర్‌లకు భవిష్యత్ టోర్నీలకు పక్కాగా సిద్ధమవ్వాలని సూచించాడు. 2030, 2031 మాత్రమే కాదు 2036కు కూడా టీమిండియా సన్నద్ధంగా ఉండేలా స్క్వాడ్‌ను పటిష్ఠం చేసుకోవాలని ఐసీసీ చీఫ్ తెలిపాడు. భారత క్రికెట్‌కు విశేష సేవలందించినందుకు షా బీసీసీఐ అవార్డు అందుకున్నాడు.



# బాహుబలి 5 లక్షల్లో అయిపోతుంది..

## హాట్ టాపిక్‌గా రాంగోపాల్ వర్మ కామెంట్స్


ఇండస్ట్రీలో కాంట్రవర్సీస్‌కు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచే సెలబ్రిటీల్లో రాంగోపాల్‌వర్మ టాప్‌లో ఉంటాడని తెలిసిందే. అయితే ఏదో ఒక ట్వీట్‌తో నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచే వర్మ కొన్ని సందర్భాల్లో చేసే కామెంట్స్ అందరినీ ఆలోచింపజేయడమే కాకుండా ప్రత్యేక చర్చకు దారితీసేలా ఉంటాయి. ఇప్పుడలాంటి కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. ఇంతకీ వర్మ మాట్లాడింది ఏ టాపిక్‌పైన అనే కదా మీ డౌటు.ప్రస్తుతం మార్కెట్‌ను ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్)ఎలా శాసిస్తుందో తెలిసిందే. ప్రత్యేకించి ఏఐ ప్రభావం సినీ ఇండస్ట్రీపై చాలా తీవ్రస్థాయిలో పడే ప్రమాదముందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఆర్జీవీ కామెంట్స్ ఇదే విషయాన్ని మూవీ లవర్స్‌కు గుర్తు చేస్తున్నాయి. పోడ్‌కాస్ట్‌లో ఆర్జీవీ మాట్లాడుతూ.. ప్రస్తుతం ఏఐ స్టేటస్ ఎలా ఉందంటే.. బాహుబలి సినిమాను తక్కువ ఖర్చుల్లో తీసెయ్యొచ్చు. బలగం సినిమాను చాలా ఖర్చు అవ్వొచ్చు. దానిక్కారణ్ ఏంటంటే ఎపిక్ సెట్స్, వీఎఫ్ఎక్స్, పెద్ద పెద్ద ప్రొడక్షన్ వాల్యూస్ ఏవైతే ఉన్నాయో వాటిని అవలీలగా చేసేస్తది.. సెటిల్‌పర్‌ఫార్మెన్స్, క్యారెక్టర్స్ పర్‌పార్మెన్స్‌ను ఇప్పుడున్న పొజిషన్‌లో చేయట్లేదు. బలగంను సాధారణంగా కెమెరాలో చేసేయొచ్చు. బాహుబలి ప్రాంప్టర్‌లో చేయొచ్చు. ఖచ్చితంగా ఇదే అని కాదు. బాహుబలి సినిమా 5 లక్షల్లో అయిపోతుంది.. బలగం సినిమా రూ.2కోట్లు అవుతుంది. ఎందుకంటే బాహుబలి సినిమాను కెమెరాలు లేకుండా చేస్తం ఇప్పుడు యూఎస్‌లో పెద్ద పెద్ద సూపర్ మ్యాన్లు, స్పైడర్ మ్యాన్లు, అవెంజర్స్ తీసిన మార్వెల్ స్టూడియోస్ వాళ్లు వణికిపోతున్నారు. తీ సినిమా చేయాలంటే సీక్వెన్స్.. అది ఎంత రెజల్యూషన్‌లో వస్తుంది... ఎంత లెంగ్త్ వస్తుంది. 2 నిమిషాలు అలా వచ్చేది.. ఇప్పుడు 12 నిమిషాలు అయిపోయింది.. ఏప్రిల్ 2కు 25 మినిట్స్ అయిపోతుంది. సెప్టెంబర్ నాటికి గంట అయిపోవచ్చు. ఇంకా ముందుకు కూడా రావొచ్చు. ఫస్ట్ హాఫ్, సెకండాఫ్ గంట వచ్చిందంటే.. దాంట్లో తీసేస్తే నువ్వు ఒక ఏసీ రూంలో కూర్చొని.. ఇంక ఇండస్ట్రీ ఏంటీ..? అంటూ చెప్పుకొచ్చాడు. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.



## హన్సిక హాట్ హాట్ అందాలు.. చూస్తే కళ్లు తిప్పుకోలేరు..

# కన్నడ సెంటిమెంట్.. రుక్మిణికి కలిసొస్తుందా ??

ఆ గట్టునుంటారా? ఈ గట్టునుంటారా? అంటే... ఏమో ఇప్పుడే గట్ల గురించి ఏం చెప్పలేమని అంటున్నారు రుక్మిణి వసంత్ కెరీర్‌ని గమనించిన వారు. రుక్మిణి వసంత్ తారా జువ్వలా దూసుకుపోతున్నారని అందరూ భావిస్తున్న ఈ టైమ్ లో, ఆగండాగండి.. ఒక్క సారి ఈ విషయాలను చూడండి.. ఇప్పుడు చెరెప్పండి నెక్స్ట్ సినిమాల సంగతులు అని అంటున్నారు. ఇంతకీ ఏంటా అబ్జర్వేషన్.. మనమూ మాట్లాడుకుందాం.. కాంతార చాప్టర్ 1లో రిషబ్ శెట్టి రోల్స్ ని ఎలా మర్చిపోలేమో, యువరాణి కనకవతి పాత్రలో రుక్మిణి వసంత్‌ని కూడా మర్చిపోలేం. ఆద్యంతం అందంగా కనిపిస్తూ, అంతకు మించిన ట్విస్టులతో ఆకట్టుకున్నారు రుక్మిణి వసంత్. సప్తసాగరాలు దాటి మూవీ చూసిన వారికి ఆమె మీద అదో రకమైన క్రష్ ఉండేది. అది కాంతారతో రెట్టింపయింది. అయితే కన్నడ తప్ప... ఇతర భాషలు రుక్మిణికి కలిసి రావడం లేదనే టాక్ భీభత్సంగా వైరల్ అవుతోందిప్పుడు. తమిళంలో ఆమె నటించిన మదరాసి, ఏస్ లాస్ట్ ఇయర్ రిలీజ్ అయ్యాయి. రెండు సినిమాలూ క్లిక్ కాలేదు. అలాగే తెలుగులో 2024లో అప్పుడో ఇప్పుడో ఎప్పుడో రిలీజ్ అయింది. ఈ మూవీ కూడా ఆమెకు కలిసి రాలేదు. ప్రస్తుతం తెలుగులో తారక్‌తో కలిసి నటిస్తున్నారు రుక్మిణి. ఆమె గత రికార్డులను బట్టి ఈ సినిమా గురించి ఆలోచించాలా? లేకుంటే ఇప్పుడు కాంతార తర్వాత చేస్తున్న సినిమా కాబట్టి పాజిటివ్ వైబ్ అనుకోవాలా? నీల్ బేస్ కన్నడ కాబట్టి కచ్చితంగా క్లిక్ అవుతారనుకోవాలా? వీటిలో రుక్మిణికి ఏది కలిసొస్తుంది? తారక్ -- నీల్ సినిమాకు ఏ టాక్ ప్లస్ అవుతుంది.. ఇలాంటి ఇంట్రస్టింగ్ డిస్కషన్ జరుగుతోంది ఇండస్ట్రీలో.






# కొత్త సినిమాకు హెబ్బా పటేల్ గ్రీన్ సిగ్నల్..

## ఇంతకీ జోనర్ ఏంటో తెలుసా..?

తెలుగు ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని భామ హెబ్బా పటేల్. గ్లామరస్ పాత్రలతో, నటనకు ఆస్కారమున్న కథలతో ప్రేక్షకులను పలుకరిస్తూ మంచి ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది. కుమారి 21ఎఫ్, ఓదెల రైల్వే స్టేషన్, హనీమూన్ ఎక్స్‌ప్రెస్ సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్నఈ ముద్దుగుమ్మ చాలా కాలంగా సరైన బ్రేక్ కోసం ఎదురుచూస్తుంది. ఈ బ్యూటీ తాజాగా చిత్రాలయ క్రియేషన్స్ బ్యానర్‌పై ఓ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.ప్రొడక్షన్ నంబర్ 3గా రాబోతున్న ఈ చిత్రానికి దర్జా ఫేం మ్యాక్ (సలీం మాలిక్)దర్శకత్వం వహిస్తున్నాడు. మ్యాక్ కథ, స్క్రీన్‌ప్లే కూడా సమకూరుస్తున్నాడు. ఎమోషనల్, కామెడీ జోనర్‌లో రాబోతున్న ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నారు. శ్రీలక్ష్మి ఎం నిర్మిస్తున్న ఈ చిత్రానికి కేవీఆర్ అడిషనల్ స్క్రీన్ ప్లే అందిస్తుండగా.. ఎం సమీర్ మ్యూజిక్ అందిస్తున్నాడు. ఈ మూవీకి భాష్య శ్రీ మాటలు, పాటలు సమకూరుస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలపై త్వరలోనే క్లారిటీ ఇవ్వనుంది హెబ్బా పటేల్ టీం. హిట్టు, ఫ్లాపులతో సంబంధం లేకుండా బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో దూసుకెళ్తున్న హెబ్బా పటేల్ ఈ సారి సిల్వర్ స్క్రీన్‌పై ఎలాంటి మ్యాజిక్ చేయబోతున్నది ఆసక్తికరంగా మారింది.

# బాలీవుడ్‌లో మరో ఆఫర్



బేబీ జాన్'తో బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది కీర్తి సురేష్. ఆ సినిమా ఫెయిల్యూర్‌గా నిలిచినా ఈ భామ అభినయానికి మంచి మార్కులు పడ్డాయి. తాజాగా కీర్తి సురేష్ బాలీవుడ్‌లో మరో బంపరాఫర్‌ను దక్కించుకుంది. రాజ్‌కుమార్ రావుతో కలిసి ఆమె 'రాఫ్తార్' అనే చిత్రంలో నటించనుంది. ఆదిత్య నింబాల్కర్ దర్శకత్వం వహించనున్నారు. శనివారం ఈ సినిమా తాలూకు అధికారిక ప్రకటన వెలువడింది.షూటింగ్ ప్రారంభించామని, జూలైలో చిత్రాన్ని విడుదల చేస్తామని మేకర్స్ ప్రకటించారు. విద్యా వ్యవస్థ నేపథ్యంలో ఈ కథ నడుస్తుందని, ప్రేమకథకు కూడా ప్రాధాన్యత ఉంటుందని దర్శకుడు తెలిపారు. ఈ సినిమాలో కీర్తి సురేష్ పర్‌ఫార్మెన్స్ ఓరియెంటెడ్ రోల్‌లో కనిపిస్తుందని, బాలీవుడ్‌లో ఆమె కెరీర్‌కు బ్రేక్‌నిచ్చే చిత్రమవుతుందని మేకర్స్ ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం కీర్తి సురేష్ తెలుగులో విజయ్ దేవరకొండ సరసన 'రౌడీ జనార్ధన' చిత్రంలో నటిస్తున్నది.